www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 326 | బుధవారం, 22 ఏప్రిల్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 326 | WEDNESDAY, APRIL 22, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## తెలంగాణ నుంచి 8 కొత్త రైళ్లు

- తిరుపతి, తిరుచానూరు, శీగంగానగర్, జైపూర్, భువనేశ్వర్‌లకు సర్వీసులు
- రైల్వేశాఖ ప్రకటన.. కిషన్‌రెడ్డి హర్షం
- ఇప్పటిదాకా ఈ ప్రత్యేక రైళ్లన్నీ ఇక రెగ్యులర్ రైళ్లు
- రైల్వే అధికారుల వెల్లడి



2 లో..

# బస్సులు బంద్!

- సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్టీసీ జేఏసీ సమ్మె బాట
- సచివాలయంలో సుదీర్ఘ చర్చలు విఫలం
- 4 వారాల గడువు కోరిన అధికారుల కమిటీ.. అంగీకరించని ఆర్టీసీ జేఏసీ
- అర్ధరాత్రి నుంచే బస్సుల నిలిపివేత
- 65 లక్షల మంది ప్రయాణికులకు తిప్పలు
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సర్కారు దృష్టి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 21:

ప్రగతి రథ చక్రంగా పిలుచుకునే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) బస్సు మరోసారి నిలిచిపోయింది. సమస్యల పరిష్కారం కోసం నాలుగు వారాలు సమయం ఇవ్వాలన్న ప్రభుత్వ ఉన్నతాధికారుల కమిటీ ప్రతిపాదనను ఆర్టీసీ జేఏసీ తిరస్కరించింది. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ మంగళవారం అర్ధరాత్రి నుంచి సమ్మెలోకి దిగింది. దీనితో విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర ప్రయాణికుల ఇబ్బంది తప్పని పరిస్థితి నెలకొంది. సమ్మె నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపైనా ప్రభుత్వం దృష్టిసారించింది. రద్దీ మార్గాల్లో అద్దె బస్సులు నడపాలని, ప్రైవేటు వాహనాలు అధిక ధరలు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.

### సుదీర్ఘంగా చర్చలు జరిగినా..

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నలుగురు ఐఏఎస్ అధికారుల కమిటీ మంగళవారం సాయంత్రం సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నాయకులతో భేటీ అయింది. సుమారు నాలుగు గంటలపాటు సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. జేఏసీ డిమాండ్ చేసిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు.. సమస్యల పరిష్కారానికి నాలుగు వారాల గడువు కావాలని, అప్పటివరకు సమ్మె వాయిదా వేయాలని కోరారు. కానీ గడువు ఇచ్చేందుకు జేఏసీ నాయకులు నిరాకరించారని, అధికారులు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి వివరించారని తెలిసింది. సచివాలయం నుంచి బయటికి వచ్చిన ఆర్టీసీ జేఏసీ నేతలు.. చర్చలు విఫలమయ్యాయని, సమ్మెలోకి వెళ్తున్నామని రాత్రి 9 గంటల తర్వాత ప్రకటించారు. ప్రభుత్వం ముందు కొత్త డిమాండ్లు ఏమీ పెట్టలేదని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాత్రమే కోరుతున్నామని జేఏసీ నాయకులు తెలిపారు. కాగా, ఆర్టీసీ సొంత, అద్దె బస్సులు కలిపి సుమారు 10 వేల బస్సులు నడిపిస్తోంది. రోజు సగటున 65 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. అందులో అత్యధికంగా హైదరాబాద్‌లోనే 25 లక్షల మందికి పైగా ప్రయాణిస్తుంటారు. వీరందరిపైనా సమ్మె ప్రభావం పడే అవకాశం ఉంది. మరోవైపు గతంలో సమ్మె సమయంలో ఎదురైన ఇబ్బందుల నేపథ్యంలో.. కొందరు సిబ్బంది సమ్మెకు దూరంగా ఉండాలని నిర్ణయించినట్టు సమాచారం. ఈ క్రమంలో అద్దె బస్సులు, ఎలక్ట్రిక్ బస్సులు నడిచే అవకాశం ఉంది. అయితే సమ్మెను కాదని మిగతా 2లో..





## 'ఓటుకు నోటు'లో స్టే ఎత్తేస్తే
# రేవంత్ జైలుకే

- ముఖ్యమంత్రి పదవీ ఊడిపోవడం ఖాయం
- కేసీఆర్‌కు పోటీగా సీఎం సభ పెట్టడం సిగ్గు చేటు
- కేసీఆర్ ఆదేశాల మేరకే నేను, మరో ఇద్దరం కలిసి ఢిల్లీకి వెళ్లాం..
- దాచిపెట్టేదేం లేదు
- బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్‌రావు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 21:

ఓటుకు నోటు కేసుకు సంబంధించి స్టే ను సుప్రీం కోర్టు ఎత్తేస్తే రేవంత్‌రెడ్డి జైలుకు వెళ్లాల్సిందేనని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఈ కేసులో బీఆర్ఎస్ తరపున జగదీశ్ రెడ్డి, డాక్టర్ సంజయ్, సత్యవరాథోడ్, మహమూద్‌అలీ ఇంప్లీడ్ అయ్యారని తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3:30 గంటలకు సుప్రీం కోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ ఉందని, ఇందులో స్టే వెకేట్ అయితే.. రేవంత్ ముఖ్యమంత్రి పదవి ఊడిపోవడమే కాకుండా జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలతోనే సీనియర్ న్యాయవాదులను కలిసేందుకే ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీ వినోద్, తాను బహిరంగంగా శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి వెళ్లామని, అందులో దాచిపెట్టేదేం లేదని అన్నారు. కాళేశ్వరం కేసులో తీర్పు ఏవిధంగా వచ్చినా సుప్రీం కోర్టుకు వెళ్లాల్సి మిగతా 2లో..

# వెయ్యేళ్లయినా బీఆర్ఎస్ మారదు

- ఓటమికి ఆత్మవిమర్శ చేసుకోకుండా నేటికీ ప్రజలనే బద్నామ్ చేస్తారా ?
- వృద్ధుడిని పార్టీలో చేర్చుకొని పునర్నిర్మాణ యజ్ఞమా?
- బీఆర్ఎస్ ఉత్తి కథలు చెప్తే.. కాంగ్రెస్ పార్టీవి పిట్టకథలు: కవిత
- 25న పార్టీ ఆవిర్భావోత్సవానికి రావాలని ప్రజలకు పిలుపు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 21:

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల తీరుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైరయ్యారు. ముఖ్యంగా జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన సభపై తీవ్ర విమర్శలు చేశారు. జగిత్యాల సభలో ఓ వృద్ధుడిని పార్టీలో చేర్చుకొని తెలంగాణ పునర్నిర్మాణ యజ్ఞం చేస్తామని చెబుతున్నారంటే... వెయ్యేళ్లయినా సరే బీఆర్ఎస్ మారదని కవిత విమర్శించారు. బీఆర్ఎస్ ఆలోచనా విధానాన్ని మేధావులు, విద్యావేత్తలు అర్థం చేసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ ఉత్తి కథలు చెబుతుంటే, కాంగ్రెస్ పార్టీ పిట్ట కథలు చెబుతోందని దుయ్యబట్టారు. ఈ మేరకు తెలంగాణ జాగృతి కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మిగతా 2లో..

# మోదీ ఓ ఉగ్రవాది!

- ఆయనో అబద్ధాలకోరు.. మహిళా వ్యతిరేకి
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వ్యాఖ్యలు

చెన్నై, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 21:

ప్రధాని మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆయనను ఓ ఉగ్రవాది అంటూ సంభోదించారు. అలాంటి వ్యక్తితో అన్నాడీఎంకే పార్టీ ఎలా పొత్తు పెట్టుకుంటుందని ప్రశ్నించారు. మరో రెండు రోజుల్లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మంగళవారం చెన్నైలో కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కలిసి ఖర్గే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'మోదీ సమానత్వాన్ని విశ్వసించరు. ఆయన పార్టీ కూడా సమానత్వాన్ని, న్యాయాన్ని విశ్వసించదు. అలాంటి వారితో చేతులు కలిపి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారు' అంటూ అన్నాడీఎంకేపై ఖర్గే మండిపడ్డారు. తమిళనాడు ఎన్నికలను బీజేపీ నిరంకుశ ధోరణులకు వ్యతిరేకంగా జరిగే పోరాటంగా ఖర్గే అభివర్ణించారు.

### ప్రధానమంత్రిని ఉగ్రవాది అనలేదు: ఖర్గే

ప్రధానిని 'ఉగ్రవాది' అనడంపై విలేకరులు ప్రశ్నించగా.. ఆయనను ఉగ్రవాది అని తాను అనలేదని, ప్రత్యర్థులను మోదీ భయపెడుతున్నారని అన్నానని ఖర్గే వివరణ ఇచ్చారు.



'ఐటీ, ఈడీ, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయన చేతుల్లో ఉన్నందున మోదీ ఎల్లప్పుడూ మమ్మల్ని భయపెడుతున్నారని అన్నాను. ఆయనో అబద్ధాలకోరు. మహిళా వ్యతిరేకి, పేదల వ్యతిరేకి. మోదీని నమ్మొద్దు. గత 12 ఏళ్లలో దేశ ప్రజలకు ఆయన చేసిందేమీ లేదు' అని ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్-డీఎంకే కూటమికే ఓటు వేయాలని తమిళనాడు ప్రజలను ఖర్గే కోరారు.

### ఖర్గే క్షమాపణ చెప్పాలి: బీజేపీ

ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. 'కాంగ్రెస్ పార్టీ ఇంతగా దిగజారిపోవడం సిగ్గుచేటు. దేశప్రజలు ఎన్నుకున్న ప్రధానిని వారు ఉగ్రవాది అంటున్నారు. ప్రధానిని, దేశ ప్రజలను అవమానించినందుకు ఖర్గే క్షమాపణ చెప్పాలి. ఖర్గే, రాహుల్ గాంధీలను ప్రజలు క్షమించరు. తమిళనాడు ఎన్నికల్లో అన్నాడీఎంకే-బీజేపీ కూటమికి ఓటు వేయడం ద్వారా వారికి తగిన గుణపాఠం చెబుతారు' అని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ, సీఎం స్టాలిన్ కూడా క్షమాపణ చెప్పాలని గోయల్ డిమాండ్ చేశారు. ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ ఈసీకి ఫిర్యాదు చేసింది. ఖర్గే వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంపై దాడి అని అందులో పేర్కొంది.

### బెంగాల్లో 2.5 లక్షల కేంద్ర బలగాలు!

పశ్చిమ బెంగాల్లో తొలి దశ పోలింగ్ ముంగిట మరో రాజకీయ వివాదం తలెత్తింది. హింసాకాండను నిరోధించడానికి ఎన్నికల కమిషన్(ఈసీ) అసాధారణ రీతిలో దాదాపు 2.4 లక్షల మంది కేంద్ర పారామిలిటరీ జవాన్లను మిగతా 2లో..



2 లో..

## త్వరలో జాతీయ కోల్ ఎక్స్ఛేంజ్

- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి



## ఏప్రిల్ యూరియా కోటా భర్తీ చేయండి

- బకాయి ఉన్న 1.33 లక్షల టన్నులు సరఫరా చేయాలి
- కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు మంత్రి తుమ్మల లేఖ

2 లో..

## తెలంగాణ పర్యాటకానికి జాతీయ గుర్తింపు



- నీతి ఆయోగ్ విడుదల చేసిన 'దివ్య భారత్' పర్యాటక నివేదికలో విశిష్ట గుర్తింపు
- హర్షం వ్యక్తం చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 21:

నీతి ఆయోగ్ తాజాగా విడుదల చేసిన 'దివ్య భారత్' పర్యాటక నివేదికలో తెలంగాణ రాష్ట్రానికి విశిష్ట గుర్తింపు లభించడంపై మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని వైవిధ్య మిగతా 2లో..

# 27న బీఆర్ఎస్ ప్రత్యేక భేటీ

- కేసీఆర్ అధ్యక్షతన జరిగే భేటీలో పాల్గొననున్న ముఖ్య నేతలు
- పార్టీ సంస్థాగత నిర్మాణం, తాజా రాజకీయాలపై చర్చ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 21:

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం, పార్టీ రజతోత్సవ సంబరాల ముగింపును పురస్కరించుకొని ఈనెల 27న ఆ పార్టీ అధినేత కె.చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నేతలందరూ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సంస్థాగత నిర్మాణం, పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టాల్సిన అంశాలపై కేసీఆర్ మాట్లాడనున్నారు. ముఖ్యంగా పార్టీ సభ్యత్వాల నమోదు, పునరుద్ధరణ వంటి అంశాలపైనా సుదీర్ఘంగా చర్చించనున్నారు. మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ క్యాడర్‌ను ముందుకు తీసుకెళ్లడం, సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేసే అంశాలపై కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై కూడా ఈ భేటీలో స్పష్టతరానుంది. బీఆర్ఎస్ రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులతోపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పనిసరిగా హాజరుకావాలని పార్టీ ఆదేశించింది. మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్లను కూడా ఈ భేటీకి ఆహ్వానించినట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

సంపుటి: 1 సంచిక: 326 వార్త వేదిక సూర్య || బుధవారం, 22 ఏప్రిల్, 2026 ||

# బస్సులు బంద్!

(మొదటి పేజీ తరువాయి)

ఏ బస్సు రోడ్డెక్కినా అడ్డుకుంటామని ఆర్టీసీ జేఏసీ నాయకులు ప్రకటించారు. సమ్మె విరమణకు సంబంధించి జేఏసీ నాయకులతో బుధవారం మరోసారి అధికారుల కమిటీ చర్చలు జరగనున్నాయి.

### తెలంగాణలో సమ్మె రెండోసారి

సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగడం తెలంగాణ రాష్ట్రంలో ఇది రెండోసారి. 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు ఏకంగా 55రోజుల పాటు సమ్మె చేశారు. ఆ సమ్మెలో పాల్గొన్న కార్మికులపై బీఆర్ఎస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మరోసారి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు.

### పరిష్కరిస్తాం.. సమ్మె వద్దు: మంత్రి పొన్నం

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిశీలించి, పరిష్కరించేందుకు అధికారుల కమిటీ ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ''ఆర్టీసీలో పలు సమస్యలపై ప్రభుత్వానికి వినతులు



అందాయి. వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం తగిన సిఫార్సులు చేసేందుకు ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. నిత్యం 65 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. అందులో చాలా మంది విద్యార్థులు, గ్రామీణ ప్రాంత పేద ప్రజలే. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. సమ్మె వద్దు'' అని విజ్ఞప్తి చేశారు. కాగా, కార్మికుల డిమాండ్లలో కొన్ని ఆర్థికపరమైన, సంక్లిష్ట అంశాలు ఉన్నాయని.. వాటిని లోతుగా పరిశీలించి పరిష్కరించేందుకు సమయం పడుతుందని ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి చెప్పారు. అందుకే 4 వారాలు గడువు కోరామని తెలిపారు. కానీ కొన్ని సంఘాలు వాస్తవాలను విస్మరించి, కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. సంస్థ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కార్మికులంతా విధులకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

### డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సమ్మె: జేఏసీ

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల పునరుద్ధరణ, ఎన్నికలు సహా మొత్తం 32 సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగుతుందని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదువు వెంకన్న ప్రకటించారు. సమ్మె నోటీసు ఇచ్చిన 41 రోజుల తర్వాత ప్రభుత్వం చర్చలకు పిలిచిందని చెప్పారు. అది కూడా ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసి చర్చలు అనడం సరికాదని పేర్కొన్నారు. తాము ఎవరి ఒత్తిడికీ తలొగ్గబోమన్నారు. అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని వెంకన్న విమర్శించారు. దీనితో తప్పనిసరి పరిస్థితుల్లోనే సమ్మె చేస్తున్నామన్నారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేసేందుకే ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందని మండిపడ్డారు.

# వెయ్యేళ్లయినా బీఆర్ఎస్ మారదు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. ఎన్నికల్లో ఓటమిపై బీఆర్ఎస్ ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదని, ప్రజలే తప్పు చేశారంటూ నేటికీ ప్రజలను చులకన చేసి మాట్లాడుతున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఓటమికి ప్రజలే కారణమని ఇప్పటికీ వారినే బద్నామ్ చేస్తున్నారని మండిపడ్డారు. 75 ఏళ్లు వృద్ధుడిని పార్టీలో చేర్చుకొని రాజకీయ పునరేకీకరణ అంటున్నారని, ఆయనకు 25 ఏళ్ల తగ్గిపోయాయని, నవ యువకుడని అంటున్నారని ఎద్దేవా చేశారు. జీవన్ రెడ్డిని యువకుడంటే రాష్ట్రంలోని యువత పరిస్థితేంటి అని ప్రశ్నించారు. తెలంగాణకు పచ్చి వ్యతిరేకి అయిన జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారని అన్నారు. తెలంగాణ కోసం ఉద్యమ నాయకత్వం రెండుసార్లు పదవులకు రాజీనామా చేసినప్పుడు వైఎస్ నాయకత్వం ఉంటే చాలని, ప్రత్యేక రాష్ట్రం ఎందుకని ప్రశ్నించిన వ్యక్తి జీవన్ రెడ్డి అని గుర్తు చేశారు. అలాగే, ఉద్యమ నాయకత్వంపై రెండుసార్లు ఉప ఎన్నికల్లో పోటీచేసిన వ్యక్తి జీవన్‌రెడ్డి అని చెప్పారు. జగిత్యాల బహిరంగ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నాయకత్వం పల్లెత్తు మాట అనకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని కవిత ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో ఆడబిడ్డలకు ఎప్పుడూ గౌరవం ఉండదని, అందుకే



మహిళా కోటా బిల్లు వీగిపోయినా మాట్లాడలేదన్నారు. రాష్ట్రంలో అధికార, ప్రధాన ప్రతిపక్షాలు ఒకరోజు భారీ బహిరంగ సభలు పెట్టి బలప్రదర్శనకు దిగాయని, ప్రజా సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.

### గుంట నక్కతో.. గుంపు మేస్త్రీ డీల్..!

ఢిల్లీలో ఎవరెవరిని కలిశారో చెప్పాలా ? అని బెదిరిస్తూ.. గుంట నక్కతో.. గుంపుమేస్త్రీ డీల్ మాట్లాడుకున్నారని కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గుంట నక్క ఆర్ఎస్ఎస్ పెద్దలను కలవడానికి ఢిల్లీ వెళ్లారని గుంపుమేస్త్రీ అంటున్నారని.. ఆర్ఎస్ఎస్ పెద్దలను కలవడానికి బీఆర్ఎస్ నాయకుడు వెళ్తే ముఖ్యమంత్రిగా ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మీపై లేదా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం కేసులో ఏదో జరగబోతుందని కోర్టు తీర్పులను ప్రభావితం చేసేలా సీఎం వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు. ఫలానా కేసులో ఇలాంటి తీర్పు రాబోతుందని ముఖ్యమంత్రి చెప్పడం ఏమిటని నిలదీశారు. ఇక, ప్రజల విషయంలో బీఆర్ఎస్ ఏవిధంగా లెక్కలేనితనం ప్రదర్శిస్తుందో అదే లెక్కలేనితనాన్ని కాంగ్రెస్ కూడా ప్రదర్శిస్తోందన్నారు. పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్ ఎలా చెప్తారు? రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేయడానికి రేవంత్‌రెడ్డి ఎవరు? అని కవిత నిలదీశారు. కాగా, తెలంగాణ రాజకీయాల్లోకి నూతన రాజకీయ శక్తిగా వస్తున్నామని.. ఈనెల 25న తమ కొత్తపార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి ప్రజలందరికీ ఆహ్వానం పలుకుతున్నామని కవిత పేర్కొన్నారు.

### కవిత సభకు జోరుగా ఏర్పాట్లు..

మేడ్చల్ జిల్లాలోని మునిరాబాద్ గ్రామ పరిధిలో కవిత కొత్త పార్టీ ఆవిర్భావ సభకు సంబంధించిన ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. మునిరాబాద్‌లో ఆధ్య ఫంక్షన్‌హాల్‌లో పార్టీ ఆవిర్భావ సభ నిర్వహించనున్నారు. 25 వేల మంది కార్యక్రమానికి వస్తారని అంచనా. మేడ్చల్ జాతీయ రహదారి బోయినపల్లి నుంచిఓఆర్ఆర్ వరకు కవిత అభిమానులు ఇప్పటికే భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు.

## తెలంగాణ పర్యాటకానికి జాతీయ గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

భరితమైన పర్యాటక సామర్థ్యానికి ఈ నివేదిక అద్దం పడుతుందని, ఇది తెలంగాణకు గర్వకారణమని ఆయన కొనియాడారు. తెలంగాణ పర్యాటక రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ఈ గుర్తింపు నిదర్శనమని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గోండుగూడ ఆదివాసీ ప్రాంతానికి చెందిన వారిని హైదరాబాద్ పర్యటనకు తీసుకువచ్చి చారిత్రక గోల్కొండ కోటతోపాటు ఇతర పర్యాటక ప్రాంతాల్ని చూపించనున్నారు. ఇందుకు సంబంధించిన 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్'ను మంత్రి జూపల్లి కృష్ణారావు గోండుగూడలో బుధవారం ఉదయం లాంఛనంగా ప్రారంభిస్తున్నారు. సుమారు 650 మంది ఆదివాసీలు హైదరాబాద్‌ను సందర్శించనున్నారు.

## 'ఓటుకు నోటు'లో స్టే ఎత్తేస్తే రేవంత్ జైలుకే

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని, అలాగే మే 6న హైకోర్టులో రానున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసుల కోసం సీనియర్ లాయర్లను సంప్రదించడానికి ఢిల్లీ వెళ్లామన్నారు. ఈ విషయమై రేవంత్‌రెడ్డి మీడియాకు లీకులిస్తూ డ్రామాలు ఆడారని, విషయం లేనివాళ్లే ఇలాంటి చిల్లర పనులు చేస్తారని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభ జరుగుతుందని తెలిసి, ఆ సభకు పోటీగా అదే జిల్లాలో అదే సమయానికి రేవంత్‌రెడ్డి మాట్లాడటం ఆయన సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎంతో హుందాగా, రేవంత్ పేరు తీయకుండా రాష్ట్ర ప్రయోజనాలపై మాట్లాడితే.. రేవంత్ మాత్రం రంకెలు వేయడం సిగ్గు చేటన్నారు. కేసీఆర్ స్టేట్స్ మ్యాన్‌లా మాట్లాడితే.. రేవంత్‌రెడ్డి.. స్ట్రీట్స్ మ్యాన్‌లా పిచ్చి పిచ్చిగా మాట్లాడారని విమర్శించారు. రేవంత్ తలకిందులుగా తపస్సు చేసినా మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కేసీఆర్ మాట విని తప్పులు సరిదిద్దుకుంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కనీసం డిపాజిట్లయినా దక్కుతాయన్నారు. ఇప్పటికే రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్.. కేసీఆర్ సభకు భయపడి రాత్రికి రాత్రి ఒక ఎకరానికి కిస్తీ వేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని నిన్నటిదాకా దుష్ప్రచారం చేసిన వ్యక్తి.. ఇవాళ మేడిగడ్డ రిపేరు చేసుకుంటామని చెబుతున్నారన్నారు.








## రామకృష్ణారెడ్డి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం ఏప్రిల్ 21 వార్త వేదిక సూర్య

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకుడు, స్థానిక అధ్యక్షుడు స్వర్గీయ రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, పరమపదించిన విషయం తెలిసి, వారి నివాసానికి వెళ్లి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఆయన చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు ఇటీవల , మరణించిన రామకృష్ణారెడ్డి తల్లిదండ్రులు, సతీమణి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, "రామకృష్ణారెడ్డి,పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని దేవుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గోపరాజుపల్లి అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

వలిగొండ, (వార్తా వేదిక సూర్య)-ఏప్రిల్ 21:

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సలిగంజి పృథ్వి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలే పునాదులు అని అన్నారు. అంగన్వాడీ టీచర్ సలిగంజి మణెమ్మ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో ప్లే స్కూల్ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తాపురం అంగన్వాడీ టీచర్ ఆర్ మంజుల,ఉప సర్పంచ్ పోలబోయిన లింగస్వామి,వార్డు సభ్యులు గాజుల లక్ష్మమ్మ, సంగిశెట్టి సంతోష, కట్ట సుప్రజ, మంటి పల్లి నరేష్, నీలం నరేష్,ఆశా నీరజ,ఆయా దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ నుంచి 8 కొత్త రైళ్లు

న్యూఢిల్లీ/హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 21:

రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ లోని వివిధ స్టేషన్ల నుంచి ఎనిమిది కొత్త రైళ్లను ప్రకటించింది. కాచిగూడ, చర్లపల్లి, నాంపల్లి స్టేషన్ల నుంచి ఏపీలోని తిరుపతి, తిరుచానూరు, రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్, జైపూర్, ఒడిశాలోని భువనేశ్వర్‌కు కొత్త రైళ్లను నడనున్నట్లు కేంద్ర రైల్వే శాఖ తెలిపిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. వీటిలో తిరుపతి, తిరుచానూరు వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకోసం 5 రైళ్లు కొత్తగా అందుబాటు లోకి రానున్నాయి. దీంతోపాటుగా భువనేశ్వర్, జైపూర్, శ్రీగంగానగర్ వంటి సుదూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు లబ్ధి చేకూరనుంది. రైల్వే శాఖ నిర్ణయం పట్ల ఎక్స్ వేదికగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. కాగా ఇప్పటికే ఈ ప్రత్యేక రైళ్లు ఆయా ప్రాంతాల నుంచి నడుస్తున్నాయని, ఈ ప్రత్యేక రైళ్లను రెగ్యులర్ రైళ్లుగా మార్చాలని రైల్వేశాఖ నిర్ణయించిందని రైల్వే అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక రైళ్లు రెగ్యులర్ రైళ్లుగా మారడంతో ప్రయాణికులపై అదనపు చార్జీల భారం ఉండదని వెల్లడించారు.

## మోదీ ఒక ఉగ్రవాది!

(మొదటి పేజీ తరువాయి)

(2,400 కంపెనీలు) రాష్ట్రంలో మోహరించింది. దీనిపై పాలక టీఎంసీ కేంద్రప్రభుత్వంపై విరుచుకుపడింది. మిలిటరీ ద్వారా రాష్ట్రాన్ని హస్తగతం చేసుకోవాలని మోదీ సర్కారు భావిస్తోందని ఆరోపించింది. బెంగాల్లో 152 అసెంబ్లీ స్థానాల్లో గురువారం తొలి దశ పోలింగ్ జరగనుంది. కేంద్ర బలగాలన్నీ యుద్ధానికి సిద్ధమవుతున్నట్లుగా వాటి మోహరింపు ఉందని రాజకీయ వ్యాఖ్యాత చంద్రకుమార్ బోస్ అన్నారు. అయితే, ఎన్నికల వేళ గతంలో చాలా హింస జరిగిందని, ఈసారి అలా జరగవద్దనే భారీగా బలగాలను మోహరించామని ఈసీ తెలిపింది.

### మూగవోయిన మైకులు

తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు గురువారం ఒకే దఫాలో పోలింగ్ జరుగనుంది. 294 స్థానాల బెంగాల్ అసెంబ్లీలో తొలి విడతలో గురువారం 152 సీట్లకు ఎన్నికలు జరుగనున్నాయి. రాజకీయ పార్టీల విస్తృత ప్రచారం మంగళవారం సాయంత్రం పరిసమాప్తమైంది. తమిళనాడులో 5.73కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించనున్నారు. 234 సీట్లకు 4,023 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. డీఎంకే సారథ్యంలోని పాలక ఇండీ కూటమి, అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్‌డీఏ, సినీ హీరో విజయ్ ఆధ్వర్యంలోని టీవీకే మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. తమిళనాడులోని మొత్తం 234 స్థానాల్లో డీఎంకే 164 చోట్ల పోటీచేస్తోంది. కాంగ్రెస్ 28 చోట్ల బరిలో ఉంది. అన్నాడీఎంకే 169 చోట్ల అభ్యర్థులను నిలిపింది. బీజేపీ 27స్థానాల్లో పోటీలో ఉంది. విజయ్ టీవీకే పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇక, బెంగాల్‌లో తొలి దశలో 3.60 కోట్ల మంది ఓటర్లు పాలుపంచుకోనున్నారు. 1,478 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

## కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 21:

రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో భూభారతి ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌ను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని, భూముల రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ ఉండాలన్న నిబంధననూ అమలు చేస్తున్నామని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజక వర్గం కూసుమంచి మండలంలోని మోటాపురం గ్రామంలో సర్వే నంబరు 156/ఇ/1లో ఎకరా నాలుగు గుంటల భూమికి సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని వెల్లడించారు. గ్రామానికి చెం దిన భాగం కిషన్‌రావు అనే రైతు అదే గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావుకు భూమిని విక్రయించారని.. రిజిస్ట్రేషన్ సందర్భంగా తహసీల్దార్ భూ పటాన్ని, భూధార్ నంబరును కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ విధానాన్ని దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్రతి భూమికి ఖచ్చితమైన సర్వే మ్యాప్, ప్రత్యేక భూధార్ నంబరు కేటాయిస్తామని తెలిపారు. ఇలా చేయడం వల్ల భూ హక్కులకు సంబంధించి ఎలాంటి సందేహాలకు తావుండదన్నారు. భూ హక్కులకు భరోసా కల్పిస్తామని, భూభారతి పోర్టల్ దేశానికే ఆదర్శంగా నిలవనుందని ఆయన తెలిపారు.

## ఏప్రిల్ యూరియా కోటా భర్తీ చేయండి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 21:

కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ నెలలో రాష్ట్రానికి 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిందని... అందులో 69 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే అందిందని.. మిగిలిన 1.31 లక్షల మెట్రిక్ టన్నులను తక్షణమే పంపించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కేంద్రానికి విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు కేంద్ర ఎరువులు, రసాయనాలశాఖ మంత్రి జేపీ నడ్డాకు లేఖ రాశారు. ఏప్రిల్ నెల కోటా 2 లక్షల మెట్రిక్ టన్నుల్లో 1.33 లక్షల టన్నులు దేశీయ ఉత్పత్తి యూరియా, 67 వేల టన్నులు విదేశీ దిగుమతి యూరియాను కేటాయించినట్లు తుమ్మల వెల్లడించారు. కాగా ఇంపోర్టెడ్ యూరియా ఒక్క బస్తా కూడా రాలేదన్నారు. ఏప్రిల్ కోటా భర్తీ కాకపోవటం ఆందోళన కలిగిస్తోందని మంత్రి తెలిపారు. రామగుండం ఎరువుల కర్మాగారం నుంచి 95 వేల టన్నుల యూరియాను రాష్ట్రానికి కేటాయించాలని కోరారు.

## త్వరలో జాతీయ కోల్ ఎక్స్ఛేంజ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 21:

థర్మల్ కేంద్రాలు తమకు నచ్చిన చోట, నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు కొనుగోలు చేసేందుకు వీలుగా జాతీయ కోల్ ఎక్స్ఛేంజ్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ రంగ సంస్థలు పోటీ మార్కెట్‌లో నిలబడాలంటే, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుని తక్కువ ధరకే బొగ్గును విక్రయించాలని ఆయన సూచించారు. ఢిల్లీ నుంచి సింగరేణితో పాటు దేశంలోని పలు బొగ్గు కంపెనీల అధికారులతో కిషన్‌రెడ్డి వర్చువల్ సమావేశం నిర్వహించి, ఇంధన రంగంలో దేశాన్ని స్వయం సమృద్ధి చేయడంపై దిశానిర్దేశం చేశారు. సింగరేణి సంస్థ కూడా పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడానికి బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని, ఇదే క్రమంలో కొత్త గనులు కూడా దక్కించుకోవాలని సూచించారు.



# నేడు ఇంద్రారెడ్డి వర్ధంతి

## -సేవా స్ఫూర్తిని కొనసాగిద్దాం: పి. కార్తీక్ రెడ్డి పిలుపు

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 21 ( వార్త వేదిక సూర్య ) :

మచ్చలేని నాయకత్వం, నిరంతర ప్రజా సేవకు నిలువుటద్దం మాజీ మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి అని, ఆయన ఆశయాలే మనకు మార్గదర్శకాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. ఇంద్రారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం నియోజకవర్గవ్యాప్తంగా భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడిం చారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడు తూ, ఇంద్రారెడ్డి ప్రజాసేవ, నిబద్ధత మరియు నియో జకవర్గ అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న అంకితభావం ప్రతి కార్యకర్తకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. కార్యక్రమాల షెడ్యూల్ ప్రకారం ఉదయం 9:00 గంటలకు పాలమాకుల్‌లో, 9:30 గంటలకు శంషాబాద్ టౌన్ బస్ స్టాండ్ సమీపంలో, 10:00 గంట లకు రాజేంద్రనగర్ డైరీ ఫామ్ వద్ద, 10:30 గంటలకు కిస్మత్‌పూర్ దర్గా వద్ద, 11:30 గంటలకు చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో ఆయన పాల్గొనను న్నారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని, ఇంద్రారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకె ళ్లాలని, సేవా తత్వాన్ని కొనసాగించాలని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను పి. కార్తీక్ రెడ్డి ఆహ్వానించారు.

# రాజేంద్రనగర్‌లో 60 మంది వృద్ధులకు 'ఆసరా' కార్డుల పంపిణీ

## - ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక కార్యక్రమం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 21 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ సర్కిల్--19 పరిధిలో మంగళవారం నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్ర మంలో భాగంగా ఆసరా కార్డుల పంపిణీ ఘనంగా జరిగింది. సీనియర్ సిటిజన్లకు ప్రాధాన్య తనిస్తూ అధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మొత్తం 60 మంది వృద్ధులకు నూతన ఆసరా కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డీపీఓ స్వాతి, సీఓ లక్ష్మణ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్డులు అందుకున్న వృద్ధులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, వృద్ధాప్యంలో తమకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించిందని కొనియాడారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సక్రమంగా ఏర్పాట్లు చేయడంతో ఈ పంపిణీ కార్యక్రమం సాఫీగా సాగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్పీలు, సంబంధిత విభాగాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీనివాస్ నగర్ లో పర్యటించిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, ఎప్రిల్ 21(వార్త వేదిక సూర్య)



శ్రీనివాస్ నగర్‌లో మాజీ కార్పొరేటర్ డా. హేమ సామల పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రజలు పార్క్‌లో ఉన్న ఎలక్ట్రికల్ బోర్ చాలాకాలంగా పాడైపోయి పనిచేయడం లేదని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ కారణంగా పార్క్‌లోని మొక్కలకు నీటి సరఫరా నిలిచిపోవడంతో పచ్చదనం దెబ్బతింటోందని వారు తెలిపారు. స్థానికుల సమస్యపై వెంటనే స్పందించిన డా. హేమ సామల శ్రీనివాస్ నగర్ పార్కును స్వయంగా సందర్శించి పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు. బోర్ మోటార్ మరియు విద్యుత్ సరఫరాకు సంబంధించిన లోపాలను గమనించి, వాటిని అత్యవసరంగా మరమ్మతు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పార్క్‌ను త్వరితగతిన పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా, కాలనీలో వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె సూచించారు. ఇంకుడు గుంతలు (రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ పిట్స్) ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాల స్థాయి పెరుగుతుందని, భవిష్యత్తులో నీటి కొరతను తగ్గించవచ్చని వివరించారు. ఈ అంశంపై కూడా సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ ఈ సుబ్రమణ్యం రాజు, బిఅర్ఎస్ నాయకులు నర్సింగ్ రావు, స్థానికులు తదితరులున్నారు

# నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు వరకు పోరాటం ఆగదు



## - ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

## -- మే డే గోడ పత్రికను విడుదల చేసిన కార్మిక సంఘం నాయకులు

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 21 ( వార్త వేదిక సూర్య ) :

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు కార్మిక వర్గం రాజీలేని పోరాటాలు నిర్వహించాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా నిర్వహించబోయే కార్యక్రమాల గోడ పత్రికను మంగళవారం కాటేదాన్ రామ్ చరణ్ ఆయిల్ మిల్ చౌరస్తా మరియు మైలార్ దేవ్ పల్లి చౌరస్తాలో కార్మికులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల ప్రధాన డిమాండ్లను ప్రస్తావించారు. కాటేదాన్, గగన్ పహాడ్ తదితర ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులు ఉన్నారని, అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు



కనీస ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, కాంట్రాక్టర్లు కార్మికులపై పెత్తనం చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. కార్మిక హక్కులను హరించేలా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసే దిశగా ఈ ఏడాది మే డేను ఒక పోరాట కేంద్రంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ఏఐటీయూసీ అధ్యక్షులు ఈ. సాయిలు, ఉపాధ్యక్షులు ఏ. రాజు, మండల నాయకులు జాషువా, సురేష్, మనోజ్, శ్రీను, రమేష్, పరమేష్, కృష్ణ మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో కూల్చిన ఆలయ ఆర్చి





## పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన జీవన్ సింగ్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 21 ( వార్త వేదిక సూర్య ) :

జిహెచ్ఎంసి అధికారుల రోడ్డు విస్తరణ చర్యల్లో భాగంగా కార్వాన్ నియోజకవర్గంలోని కాకతీయ నగర్‌లో కొలువైన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ఆర్చిని కూల్చివేయడం ఉద్రిక్తతకు దారితీ సింది. విషయం తెలుసుకున్న వెంటనే కార్వాన్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి దాకూర్ జీవన్ సింగ్ ఘటనా స్థలానికి చేరుకొని పునర్నిర్మాణ పనులను దగ్గరుండి ప్రారంభించారు. ఆర్చి కూల్చి వేతపై తీవ్రంగా స్పందించిన జీవన్ సింగ్, వెంటనే జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి తో ఫోన్లో మాట్లాడారు. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఆలయ ఆర్చిని పునర్నిర్మించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. అనంతరం అక్కడ ఉన్న అధికారులతో చర్చించి, తక్షణమే నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. కేవలం ఆదేశాలతో ఆగకుండా, జీవన్ సింగ్ స్వయంగా చొరవ తీసుకుని ఇసుక, స్టీల్, కంకర వంటి నిర్మాణ సామగ్రిని వెంటనే ఘటనా స్థలానికి తెప్పించారు. కూల్చివేసిన చోటే ఆర్చి పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సౌకర్యాల కోసం జరిగే అభివృద్ధి పనులు ఆధ్యాత్మిక భావాలకు విఘాతం కలగకుండా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి శ్రీనివాస్, నేహాల్ సింగ్, బజరంగ్‌దళ్ ప్రతినిధి అనిల్ మరియు స్థానిక భక్తులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శంషాబాద్ యువకుడికి 'జూనియర్ స్ట్రాంగ్ మెన్ ఆఫ్ తెలంగాణ' బిరుదు





## రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్వర్ణ పతకంతో సత్తా చాటిన మానుక భరత్ యాదవ్

## ఒకే జిమ్ నుండి ఆరుగురికి పతకాలు.. హర్షం వ్యక్తం చేసిన కోచ్ లక్ష్మీనారాయణ

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 21 ( వార్త వేదిక సూర్య ) :

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సనత్‌నగర్ వేదికగా జరిగిన 'తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్-జూనియర్, మాస్టర్స్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్-2026' పోటీల్లో శంషాబాద్‌కు చెందిన యువకులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. శంషాబా ద్‌లోని 'యాదవ్ ఫిట్‌నెస్ జోన్ అండ్ జిమ్'కు చెందిన మానుక భరత్ యాదవ్ రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి అత్యున్నత పురస్కారాన్ని కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో 74 కేజీల విభాగంలో పాల్గొన్న మానుక భరత్ యాదవ్ అద్భుతమైన ప్రదర్శనతో బంగారు పతకాన్ని సాధించడమే కాకుండా, రాష్ట్ర స్థాయి జూనియర్ స్ట్రాంగ్ మెన్ ఆఫ్ తెలంగాణ టైటిల్‌ను గెలుచు కున్నారు. వీరితో పాటు అదే జిమ్‌కు చెందిన మరికొందరు క్రీడాకారులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. బి. బద్రీనాథ్ 66 కేజీల విభాగంలో - రజత పతకం, భార్గవ్ రాజ్ 66 కేజీల విభాగంలో - కాంస్య పతకం, కె. వివేక్: 59 కేజీల విభాగంలో - కాంస్య పతకలను పొందారు. విజేతల ప్రతిభపై యాదవ్ ఫిట్‌నెస్ జోన్ కోచ్ లక్ష్మీనారాయణ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. మానుక భరత్ యాదవ్ రాష్ట్ర స్థాయి టైటిల్ సాధించడం శంషాబాద్ ప్రాంతానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఒకే పోటీలో మూడు బంగారు, ఒక రజత, రెండు కాంస్య పతకాలు సాధించిన క్రీడాకారులందరినీ ఆయన ప్రత్యేకంగా అభినందించారు.



# అత్తాపూర్ వార్డ్ కార్యాలయంలో ఘనంగా సీనియర్ సిటిజన్ కార్డుల పంపిణీ

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 21 ( వార్త వేదిక సూర్య )



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం అత్తాపూర్ వార్డ్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వృద్ధుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, వారి సామాజిక భద్రతను నిర్ధారించే దిశగా ఈ కార్యక్రమం కొనసాగింది. అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు, అధికారులు వార్డ్ పరిధిలోని అర్హులైన 20 మంది వృద్ధులకు ఆసరా కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారునికి చేరాలనే లక్ష్యంతో ఈ పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. సీనియర్ సిటిజన్ కార్డుల ద్వారా వృద్ధులకు వివిధ ప్రభుత్వ సేవల్లో ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డీసీతో పాటు డీపీవో , కమ్యూనిటీ ఆర్గనైజర్లు రిసోర్స్ పర్సన్లు మరియు ఇతర వార్డ్ సిబ్బంది పాల్గొన్నారు. తమకు కార్డులు అందజేసినందుకు సీనియర్ సిటిజన్లు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వడగండ్ల వానకి తడిసిన వరి ధాన్యాన్ని ఏ షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

## సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

నాంపల్లి ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య)




నలగొండ జిల్లా నాంపల్లి మండలం కేంద్రంలో మార్కెట్ యార్డులో అకాల వర్షం రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం తడిసి ముద్దయి వరదలు ధాన్యం నష్టం జరిగిందని లిఈరోజు సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ యాడ్ లో వడ్లని పరిశీలించి సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ఆందోళన వ్యక్తం చేసి ఆయన మాట్లాడుతూలితడిసిన ధాన్యాన్ని ఏ షరతులు లేకుండా తేమా శాతం చూడకుండా కొనుగోలు చేయాలని అధికారులు అందుబాటులో ఉండి పట్టాలు రైతులకు అన్ని వసతులు కల్పించాలని మిల్లర్లతో మాట్లాడి తేమశాతం లేకుండా ఎత్తిన ధాన్యాన్ని లారీలోకి ఎత్తాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు మధ్య దళారీలకు అవకాశం ఇవ్వకుండా నేరుగా రైతులని సంప్రదించి కొనుగోలు చేయాలని ఏ షర్టు లేకుండా ఒడ్లు అన్ని కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు

కాటన్ వీరస్వామి, నల్లపు జంగయ్య, కొట్టి కొట్టి నరేష్, గొల్లపోయిన యాదగిరి, యాదమ్మ సైదులు వెంకటయ్య రజిత తదితరులు పాల్గొన్నారు

# హ్యాండ్ బాల్ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి

## నల్లగొండ జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి మహమ్మద్ అక్బర్ అలీ

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య)



నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న సీనియర్ మహిళల హ్యాండ్ బాల్ సౌత్ జోన్ క్యాంప్ కి ముఖ్య అతిథులుగా హాజరైన నల్లగొండ జిల్లా యువజన మరియు క్రీడల అభివృద్ధి అధికారి మహమ్మద్ అక్బర్ అలీ పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 28 నుండి మే రెండవ తేదీ వరకు హన్మకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే సీనియర్ పురుషుల మరియు మహిళల సౌత్ జోన్ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర జట్టు ను ప్రథమ స్థానంలో నిలపాలని వారు క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి ఉస్మాన్, ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య, సీనియర్ క్రీడాకారులు ఆస్మా, నరేష్, ప్రేమ్ చంద్, ప్రభాకర్, వీరేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# సకల జనుల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది తప్ప ఒక్కరి వల్ల కాదు

### ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య )**

హైదరాబాద్ సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బీఆర్ఎస్ జగిత్యాల సభ పై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిన్న జగిత్యాల సభలో కే. చంద్రశేఖర్ రావు ప్రసంగం లో ఉత్తమాటలే తప్ప విషయం లేదని, సబ్జెక్ట్ అంతకన్నా లేదని అన్నారు. కేసీఆర్ తనకు తాను ఏదో ఆపాదించుకుంటున్నారని, కానీ మా ముఖ్యమంత్రి కి అయన మీద ఎలాంటి ఉద్దేశం లేదని అన్నారు. అయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతిపక్ష నాయకునిగా చాలా కాలం కొనసాగాలని మా ముఖ్య మంత్రి కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ కవి అలిశెట్టి ప్రభాకర్ దొరల గడీలను బద్దలు కొట్టాలని కూడా కవిత్వం రాసారని, ఆయన చరిత్రే దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర అని, మీరు అయన పేరు తీసుకోవడం తో ఆయన ఆత్మ ఎక్కడున్నా గోషిస్తుందని పేర్కొన్నారు. బిఆర్ ఎస్ పార్టీ నుండి అనేక మందిని అవమానించి బయటకు పంపిన చరిత్ర మీదని విమర్శించారు. ముఖ్యంగా ఈటెల రాజేందర్ , విజయశాంతి, నాగం జనార్ధన్ రెడ్డి , నాయిని నర్సింహారెడ్డి వంటి నాయకులను గౌరవించకపోగా తీవ్రంగా అవమానించి బయటకు పంపిన చరిత్ర మీదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని బీఆర్ఎస్ పాలనలో తగిన విధంగా గౌరవించలేని దౌర్భాగ్య పాలన మీది అని, మాజీ మంత్రి టి. రాజయ్యను మంత్రి పదవి నుంచి అవమానకరంగా తొలగించిన నీచ సంస్కృతి నీది అని విమర్శించారు. మీ ప్రభుత్వ హయాంలో గొర్రెల స్కాం, చేప. పిల్లల స్కాం, లిక్కర్ స్కాం, దళిత బంధు వంటి పథకాల్లో అవినీతి జరిగింది. అందుకే మిమ్మల్ని ప్రజలు పక్కన పెట్టారు,కేసీఆర్ ప్రభుత్వం అంటేనే స్కీమ్‌లు, స్కాంలు లాగా తయారు చేశారు. మా ప్రభుత్వం ద్వారా పేదలకు అండగా నిలబడి. ఉచిత బస్సు ప్రయాణం కల్పించినం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం , సన్నబియ్యం వంటి ఇంకా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. సకల జనుల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది తప్ప ఒక్కరి వల్ల కాదని మాజీ ముఖ్యమంత్రిని విమర్శించారు . గత ఎన్నికల నుండి వరుస ఓటముల ఎదుర్కొన్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీపై ప్రజల విశ్వాసం తగ్గిందని అన్నారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ, జూబ్లీహిల్స్, కంటోన్మెంట్, పార్లమెంట్ ఎన్నికల్లో వరుస ఓటమి పాలయ్యారు ఇంకా ఏ మొఖం పెట్టుకొని జనంలోకి వస్తున్నారని అన్నారు..!! మూసీ నది ప్రక్షాళన ద్వారా నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు సాగు నీరు,తాగునీరు అందించేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుంటే దానిపై అనవసర విమర్శలు చేస్తున్నారని అన్నారు. మీ పరిపాలనలో దళితులకు మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి హామీలు అమలు కాలేదని అవి ఉత్త హామీలుగా మిగిలి పోయాయి అని విమర్శించారు.



## మీ సేవ కేంద్రన్నీ తనిఖీ చేసిన అధికారులు

**గట్టుప్పల.ఏప్రిల్ 21.వార్త వేదిక సూర్య:**

గట్టుప్పల మండల కేంద్రం లో మీసేవ ఆధార్ కేంద్రం ని నల్లగొండ జిల్లా ఈడిఎం చల్లా దుర్గారావు మండల తహశీల్దార్ రాములు మంగళ వారం మీ సేవ కేంద్రం ను తనికి నిర్వహించరు. మీసేవ కు సంబంధి ంచిన దృవపత్రములు, స్టేషనరీ అప్లికేషన్ పరిశీలించారు. అధిక రుసుము వసూలు చేయకూడదని మీసేవ యాజమాన్యనికి అధికారులు తెలియజేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్

**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య )**



సేవంత్ డే చర్చ్ కితవారిగూడెం,పాస్టర్ .మాతంగి రాజు ఇటీవల కాలంలో లక్ష్మీపురం గ్రామం లో ప్రార్ధన ముగించుకొని బైక్ మీద వస్తూ యాక్సిడెంట్ లో మరణించగా వారి స్వగృహం చెన్నైరిగూడెం లో వారి సతీమణి, పాప ను దైవజనులు తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ కలిసి పరామర్శించి, ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం సహాయం చేసారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హుజూర్నగర్ ప్రాంతంలో పాస్టర్ గా సేవ చేస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరం ఆ కుటుంబానికి జిల్లా పాస్టర్ల అసోసియేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ చైర్మన్ తలకప్పల దయాకర్, హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు రెవ. మెసా దేవసహాయం,కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ సెల్ జిల్లా నాయకులు పాస్టర్ ఊట్కూరి రాజు , రెవ. ఏర్పుల క్రిస్టోఫర్. తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పోటీల వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది :కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య )**



ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల 20 నుండి 26 వరకు నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లాలోని అన్ని సంక్షేమ విద్యాసంస్థల్లోని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, చిత్రలేఖన వంటి పోటీలు నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడమే కాకుండా, వారి పరిజ్ఞానాన్ని ప్రదర్శించడానికి మంచి అవకాశంగా భావించినట్లు తెలిపారు. ఈ పోటీల వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, అంతేకాక చదువులో పోటీ తత్వం, నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని, విద్యార్థి విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు మరింతగా దోహదం చేస్తాయని అన్నారు.

# నకిలీ కేవైసితో బ్యాంకు ఖాతాదారుల డబ్బులు లూటీ




### నలుగురు నిందితులను అరెస్టు
### రూ.2,42,10,000- నగదు, 6 స్మార్ట్ మొబైల్ ఫోన్లు, 1 ల్యాప్‌టాప్ స్వాధీనం
### నిందితుల్లో బ్యాంకు ఉద్యోగులు
### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య )**

నకిలీ కేవైసి తో బ్యాంకు ఖాతాదారుల డబ్బులు కాజేసిన ముఠా ను దేవరకొండ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు కోట్ల నలబై రెండు లక్ష పదివేల రూపాయల- నగదు, 6 మొబైల్ ఫోన్లు, 1 ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు.

జిల్లా పోలీసు కేంద్రం లో మంగళవారం ఎస్పీ శరత్ చంద్ర పవార్ మీడియా సమావేశము లో వివరాలు వెల్లడించారు.

దేవరకొండ ఎస్ బి ఐ అగ్రికల్చరల్ కమర్షియల్ బ్రాంచిలో కాంట్రాక్ట్ పద్ధతిలో హౌస్ కీపింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న లెండల చక్రపాణి తనకున్న సాంకేతిక పరిజ్ఞానం తో బ్యాంక్ సిబ్బందికి కంప్యూటర్ పనుల్లో సహాయం చేసేవాడు. ఆ చనువుతో సిబ్బంది లాగిన్ పాస్వర్డ్ లను తెలుసుకుని లాగిన్ అయి బ్యాంకు లోని ఇతర ఎస్ బి ఐ బ్రాంచి ల లోని ఖాతాలను గమనించేవాడు.ఆపరేట్ చేయని ఖాతాల్లో డబ్బులు ఉండటాన్ని గమనించిన చక్రపాణి వాటిని కొట్టేయ్యాలని పథకం వేసాడు. పనిచేస్తున్న బ్రాంచిలో డబ్బులు కాజేస్తే

దొరికిపోతామని భావించి..అదే ఎస్బీఐ బ్యాంకు బ్రాంచిలను ఖాతాలపై దృష్టిసారించాడు. ఈ క్రమములో నే అతనికి సూర్యాపేట ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ లో పనిచేసే బ్యాంక్ మేనేజర్ పుట్ట వెంకట రామాంజనేయులు తో పరిచయం ఏర్పడింది. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు , అప్పుల కారణంగా అక్రమంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్న చక్రపాణి, రామాంజనేయులు తో కలిసి మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా ఖాతాలలో ఎక్కువగా డబ్బులు ఉండి గత కొన్ని సంవత్సరాలుగా ట్రాన్సాక్షన్ లు జరగని 10 ఇనాక్టివ్ బ్యాంక్ ఖాతాల వివరాలను సేకరించాడు.

ఆ ఖాతాదారుల వివరాలు ఆధార్, పాన్, ఫోటో సంతకం వివరాలను సేకరించి, రేఖ ప్రింట్ ఇన్ఫో సైట్ ద్వారా నకిలీ ఆధార్, పాన్ కార్డులను తయారు చేశారు. బ్యాంక్ ఉద్యోగుల లాగిన్ లతో బ్యాంకు కంప్యూటర్ లోకి లాగిన్ అయి, ఖాతాలకు కొత్త మొబైల్ నంబర్ అప్డేట్ చేశారు.అనంతరం యోనో యాప్ ద్వారా కొత్త యూసర్ ఐడీ పాస్వర్డ్ ,పిన్ సృష్టించి చక్రపాణి కి పరిచయం ఉన్న బ్యాంకు రికవరి ఏజెంట్ కేతావత్ రాంలాల్, ఫొటో గ్రాఫర్ మారేపల్లి శివ ల ద్వారా వారికి పరిచయం ఉన్న వ్యక్తుల కు కమీషన్ అశ చూపి వారి అకౌంట్లలో యోనో యాప్ ద్వారా ఆ ఖాతాల నుండి నగదును ఇతర వ్యక్తుల ఖాతాలకు ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేసేవారు.

**ఖాతాదారుడి పిర్యాదు తో మోసం వెలుగులోకి :**

హైదరాబాద్ కోటి ఎస్ బి ఐ బ్రాంచ్ లో పల్లటి నరేందర్ అనే వ్యక్తి కి చెందిన ఖాతా కు కేవైసి అప్డేట్ అయినట్లు ఇ-మెయిల్ ద్వారా అలర్ట్ మెసేజ్ వెళ్లింది. దీంతో నరేందర్ వెంటనే బ్యాంక్ ను సంప్రదించడంతో అసలు విషయం బయటపడింది. నరేందర్ పిర్యాదు తో విచారణ చేపట్టిన బ్యాంకు అదికారుల కు దేవరకొండ బ్రాంచి లో కేవైసి అప్డేట్ చేసినట్లు గుర్తించారు. అక్కడ మేనేజర్ ఇచ్చిన సమాచారం తో బ్రాంచ్ మేనేజర్ ఫణీంద్ర నీలకంఠ వెంకట రాఘవపూడి తమ శాఖ లో రూ.2,65,55,268 నకిలీ లావాదేవీలు జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసారు. బ్రాంచ్ మేనేజర్ ఫిర్యాదు తో కేసు నమోదు చేసి దేవరకొండ డీఎస్పీ ఎం.వి. శ్రీనివాస రావు పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి, సి ఐ పి. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సమన్వయంతో సాంకేతిక శాస్త్రీయ ఆధారాలను సేకరించి, వివిధ ప్రాంతాల్లో దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.2,42,10,000- నగదు, 6 స్మార్ట్ మొబైల్ ఫోన్లు, 1 ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి తెలిపారు.విచారణలో అక్రమంగా సంపాదించిన మొత్తాన్ని లెండల చక్రపాణి, పుట్ట వెంకట రామాంజనేయులు కి 45 శాతం, సహాయం చేసిన కేతావత్ రాంలాల్ , మారేపల్లి శివ లకు 10 శాతం వాటాలుగా పంచుకునే వారని చెప్పారు. నిందితులను అరెస్టు చేయటములో ప్రతిభ కనబరిచిన ఎస్ ఐ రాజు, కానిస్టేబుల్స్ యల్ . వీరబాబు, ఫయాజ్, చాంద్ పాషా,వి. సింహాద్రి, సోమ్లా లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## నల్గొండలో అభివృద్ధి పనులపై స్థానికుల ప్రశంసలు

**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య )**



పట్టణంలోని 19వ వార్డు స్మశాన వాటికలో ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులు స్థానికులకు ఊరట కలిగిస్తున్నాయి. స్మశాన వాటిక పరిసరాల్లో పెరిగిపోయిన కంపచెట్లను తొలగించి శుభ్రపరిచిన మున్సిపల్ అధికారులు, అదే విధంగా చుట్టూ సీసీ రహదారి నిర్మాణం చేపట్టడం వల్ల అక్కడికి వెళ్లే ప్రజలకు సౌకర్యం కలిగింది. ఈ సందర్భంగా స్థానిక నివాసి కంచనపల్లి సరోజా మాట్లాడుతూ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్మశాన వాటిక అభివృద్ధి కోసం కృషి చేసిన మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ మరియు 19వ వార్డు కార్పొరేటర్ గణేష్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి పనులు మరిన్ని ప్రాంతాల్లో కూడా చేపట్టాలని ఆమె కోరారు. స్థానికులు కూడా ఈ పనులను అభినందిస్తూ, శుభ్రత మరియు సౌకర్యాల పరంగా ఇది మంచి మార్పు తీసుకువచ్చిందని పేర్కొన్నారు.



## చికాగో అమరవీరుల స్ఫూర్తితో మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య )**



ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం సిఐటియు నల్లగొండ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరై వీరారెడ్డి మాట్లాడుతూ 140 ఏళ్ల క్రితం చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మికులు చేసిన పోరాటం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచిందని గుర్తు చేశారు. ఆనాడు కార్మికులు చిందించిన రక్తం ఫలితంగానే 8 గంటల పని విధానం, సెలవు సౌకర్యాలు మరియు కనీస వేతన చట్టాలు ఏర్పడ్డాయని తెలియజేశారు.ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటిని కార్పొరేట్ అనుకూల 4'లేబర్ కోడ్‌లు'గా మార్చడం కార్మిక వర్గానికి పెను ప్రమాదమని హెచ్చరించారు.8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచే వెసులుబాటును ఈ కోడ్‌లు కల్పిస్తున్నాయని మండిపడ్డారు. రాజ్యాంగం కల్పించిన సంఘటితమయ్యే హక్కు, నిరసన హక్కు, సంఘం పెట్టుకునే హక్కును, సమ్మె చేసే అధికారాన్ని కాపాడాల్సిన ప్రభుత్వాలు యాజమాన్య భద్రత కవచాలుగా మారడం శోచనియం అన్నారు. లేబర్ కోడ్స్ అమలవుతున్న నేపథ్యంలో దేశంలో పెరిగిన ద్రవ్యల్గుణం, ఇండ్ల అద్దెలు,ఆహార ధరలు, పిల్లల చదువులు, వైద్యం ఖర్చులు కార్మికులకు మోయలేని భారాలైన నేపథ్యంలో కార్మికుల సంఘటితమై తమ బ్రతుకులు మార్చుకోవడం కొసం ఈ మేడే ను ఉద్యమంగా వాడవాడలా గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి మే డే జెండాలను ఎగురవేసి పోరాట స్ఫూర్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య,జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్, నలగొండ తిప్పర్తి మండల కన్వీనర్ లు పోలే సత్యనారాయణ, భీమగాని గణేష్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, జంజరాల శ్రీనివాస్, సలివోజు సైదాచారి, గంజి రాజేష్, సుంకరబోయిన వెంకన్న, వివిధ రంగాల నాయకులు వెంబడి వెంకన్న, కత్తుల యాదయ్య, సాగర్ల మల్లయ్య, పాలడుగు చంద్రయ్య, పోలగోని యాదమ్మ, గంజి నాగరాజు, పెరిక కృష్ణ, రాజు, మన్నే శంకరయ్య, కోల్పోల్ యాదయ్య,ప్రవీణ్, జీవనజ్యోతి, కుడ్తల సైదులు, మిర్యాల శ్రీవాణి, లింగయ్య, యడవల్లి ప్రేమలత, ఏర్పుల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 23 న ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా: దండెంపల్లి సరోజ

**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య )**



ఉపాధి హామీ పనులలో పెండింగ్ లో ఉన్న కూలి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న నల్గొండ ఎంపీడీవో కార్యాలయం ముందు జరుగు ధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ పిలుపునిచ్చారు. మంగళవారం నల్గొండ మండలం దండెంపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ వాపక్షం పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు చేసిన పోరాటాల ఫలితంగా అప్పటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి పనిలేని కాలంలో పేదలకు ఉపాధి కల్పించే విధంగా వందరోజుల పనిని కల్పించడం జరిగిందని అన్నారు. నేడు బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజీ రాంజీ అనే పథకాన్ని తీసుకువచ్చి కేంద్రం 60 శాతం రాష్ట్రం 40% నిధులు ఇవ్వాలని నిబంధనతో పథకం రద్దు అయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 90 శాతం కేంద్రం ,రాష్ట్రాలు 10% మాత్రమే నిధులు కేటాయించిదని ఇప్పుడు రాష్ట్రాల వాటా పెంచడంతో నిధుల లేమితో రాష్ట్రాలు పథకాన్ని నిర్వహించలేని పరిస్థితి దాపురించిందని జనవరి నుండి పనులు చేస్తున్న బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని ఈనెల 23 గురువారం రోజు నల్గొండ ఎంపీడీవో కార్యాలయం ముందు జరుగుతున్న ధర్నాలో మండలంలోని అన్ని గ్రామాల ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోలి నరసింహ, చింత లింగయ్య, మేడ గోపాల్ , మేక మల్లమ్మ ఎల్లమ్మ, పిట్టల వెంకటమ్మ పల్లెబోయిన జయమ్మ , మంగమ్మ ,గండమల్ల రాములు చింత ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంచిక: 326 వార్త వేదిక సూర్య హైదరాబాద్ బుధవారం, ఏప్రిల్ 22, 2026



## హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### హిందూ సమ్మేళన కరపత్ర ఆవిష్కరణ పార్టీలకు అతీతంగా పాల్గొన్న హిందూ బంధువులు

దేవరకొండ ఏప్రిల్ 21( వార్తా వేదిక సూర్య ):-

కొండమల్లేపల్లి పట్టణంలో ఈనెల 26న ఆదివారం సాయంత్రం ఆరుగంటలకు సాగర్ రోడ్ లోని మార్కెట్ యార్డులో నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. హిందూ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర ఆలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, కొండమల్లేపల్లి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిందూ పెద్దలు మాట్లాడుతూ హిందువుల ఐక్యతను చాటే అందుకు ఈనెల 26న మార్కెట్ యార్డులో నిర్వహించే హిందూ సమ్మేళన కార్యక్రమంలో ప్రతి కుటుంబం నుండి పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీలకతీతంగా పలువురు హిందూ నాయకులు హాజరయ్యారు. ఈ హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూజనీయ శ్రీ శ్రీ శ్రీ విశోక తీర్థ స్వామి పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, కార్యదర్శి నీల లక్ష్మయ్య,గజ్జల చిత్తరంజన్ రెడ్డి, నాగిరెడ్డి రవీందర్ రెడ్డి, కొండమల్లేపల్లి హిందూ సమ్మేళన సమితి గౌరవ అధ్యక్షులు బొడిగ సాంబశివ గౌడ్, అధ్యక్షులు ఏరుకొండ రాము, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి గుమ్మడవెల్లి జనార్దన్, వింజమూరి చంద్రమౌళి, ఆంజనేయులు,నూతన గంటి ఈశ్వర్,గంట శ్రీనివాస్, బోడిగ శంకర్ గౌడ్, సముద్రాల సంతోష్, మిర్యాల పవన్,మిరియాల శ్రీనివాస్, తెరాటిపల్లి విట్టల్, రావుల సత్యనారాయణ, భూతరాజు భరత్, లచ్చి రామ్ నాయక్, నాగార్జున రెడ్డి,ముత్యం, అంజన్ కుమార్, సంపెంగ మురళి, బండారు జయశ్రీ,గుమ్మడపల్లి గీత, గాజుల వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యతతో కూడిన విత్తనాలు అందించడం పై విత్తన డీలర్లు, సహకార సంఘాల ప్రతినిధులతో సమీక్షా

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య )



వానాకాలం వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో విత్తనాల సమగ్ర ప్రణాళికకు శ్రీకారం చుట్టినట్లు తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ వెల్లడించింది. రైతులకు సమయానికి, నాణ్యతతో కూడిన విత్తనాలు అందించడం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ కార్యాచరణ రూపొందించింది. జిల్లాలో సుమారు 5 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగనుండగా, ఇందుకు దాదాపు 1.25 లక్షల క్వింటాళ్ల విత్తన అవసరం ఉందని అంచనా. ఇందులో భాగంగా తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా సుమారు 50 వేల క్వింటాళ్ల విత్తనాలను సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వరి విత్తనాలతో పాటు పెసర, మినుము, కంది వంటి పంటల విత్తనాల సరఫరాకూ చర్యలు చేపట్టింది. నల్గొండ జిల్లాలో విత్తన డీలర్లు, సహకార సంఘాల ప్రతినిధులతో కలెక్టర్ ఆఫీసు మీటింగ్ హాల్ లో జరిగిన సమీక్షా సమావేశంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి పాల్గొని కీలక సూచనలు చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ఉత్పత్తి నుండి ధృవీకరణ వరకు ప్రతి దశలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆధునిక ప్రయోగశాలల్లో పరీక్షలు పూర్తి చేసిన విత్తనాలనే మార్కెట్లో అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు.వరి సాగుకు అవసరమైన సన్న మరియు దొడ్డు రకాల విత్తనాలను సరిపడా నిల్వలో ఉంచినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యంగా మార్కెట్లో డిమాండ్ ఉన్న వివిధ రకాల విత్తనాలను ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అనుమతించిన విత్తనాలనే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రైవేట్ విత్తనాలపై అధికంగా ఆధారపడకుండా రైతులను రక్షించడం అందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అలాగే సహకార సంఘాలు అన్ని రకాల విత్తనాల పంపిణీలో చురుకుదనం ప్రదర్శించాలని సూచించారు. ప్రస్తుతం రాయితీ విత్తనాల పైనే దృష్టి పెట్టడం సరికాదని, రాయితీ లేని విత్తనాలను కూడా రైతులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. వానాకాలానికి అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలను కూడా సమయానికి సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రాబోయే కొత్త విత్తన చట్టం ద్వారా కల్తీ విత్తనాలపై నియంత్రణ పెరిగి, నిజాయితీ గల డీలర్లు మరియు రైతులకు రక్షణ కలుగుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, విత్తనాభివృద్ధి సంస్థ సిబ్బంది, డీలర్లు మరియు సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అక్రెడిటేషన్ కమిటీ పై ఉంటుంది





### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య )

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అక్రెడిటేషన్ కమిటీ పై ఉంటుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ పరిచయ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు గార్లపాటి కృష్ణారెడ్డి, జి.జయశంకర్, జి. వాసుదేవులు,సి హెచ్ సాంబశివారెడ్డి, ఖాజా అహ్మద్ ఫహీముద్దీన్, దాస్, కే. దైవాదీనం,వై. చంద్రశేఖర్ రెడ్డి, కె. బజరంగ్ ప్రసాద్,ఎన్. బాలరాజు లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువ సమర్పించారు.నల్గొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి, సూర్యాపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ మల్లేశం, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు ఉన్నారు.



# విబి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

### పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్

దేవరకొండ ఏప్రిల్ 21 ( వార్త వేదిక సూర్య ):-

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల పొట్టగొట్టే వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యు లు కంబాలపల్లి ఆనంద్ కోరారు

మంగళవారం రోజున కొండ మల్లేపల్లి ఎంపీడీవో ఆఫీసు ముందు ఉపాధి కూలీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగు ధర్నా కార్యక్రమంలో కంబాలపల్లి ఆనంద్ . మాట్లాడుతూ యూపీఏ -1 కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో సామాజిక భద్రత, వలసల నివారణలో భాగంగా, కమ్యూనిస్టు పార్టీలు పోరాడి సాధించిన జాతీయ ఉపాధి ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రాంజీ పథకం పేరుతో ఉపాధి కూలీల పొట్టగొట్టే చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ చట్టానికి వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఉపాధి కూలీలకు పని ప్రాంతాల్లో కనీసం మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం శోచనీయమన్నారు.

ప్రథమ చికిత్స కిట్టులు లేకుండా, టెంట్లులేకుండా వ్యవసాయ కూలీలతో పనులు చేయించుకుంటున్నారన్నారు. ఐరిష్ పేరుతో పని ప్రదేశంలో సిగ్నల్ రాకపోవటంవల్ల పని ప్రదేశంలో నుండి అందరు ఇంటికి పోవటం జరుగుతుంది కొంతమంది కూలీలకు ముఖము పోటోవ్ రాకపోవటం నానా రకాలుగా ఉపాధి కూలీలు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. మూడు నాలుగు గంటలు పని చేసిన తర్వాత ఐరిష్ రాకుంటే ఉపాధి కూలీలను ఇంటికి పంపుతున్నారని, ప్రత్యామ్నాయ మార్గాలు లేకుండా పని చేసిన తర్వాత కూడా ఇంటికి పంపడం చాలా దుర్మార్గం అన్నారు.ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు పని చేస్తున్నప్పటికీ కూలి గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు వారాలుగా పనిచేసిన డబ్బులు ప్రభుత్వం ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. పని మొదలుపెట్టినప్పుడు, ముగిసిన తర్వాత రెండు సార్లు ఫోటోలు తీయడం వల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాఫ్ట్వేర్ ప్రాబ్లం తో ఫోటోలు మ్యాచ్ కాకపోవడం వల్ల కార్మికులు పని నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ కే వై సి పేరుతో జాబ్ కార్డు తొలగించటం కొత్తగా పని కార్డు కోసం అప్లై చేస్తున్న వారికి జాబ్ కార్డు ఇవ్వడం లేదని కేవలం ఇందిరమ్మ ఇండ్ల సాంక్షన్ అయిన వారికి మాత్రమే ఇస్తామని సమాధానం చెబుతున్నారని, ఇది కార్మికుల పొట్ట కొట్టడమేనని అన్నారు. గత పది



సంవత్సరాలుగా గడ్డపారలు, పారులు, తట్టలు లాంటి పనిముట్లు ఇవ్వడం లేదని వెంటనే వాటిని ఇవ్వాలని పని అడిగిన వెంటనే పనులు చూపాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా కూలీలపై కక్షగట్టి ఆ చట్టాన్ని రద్దుచేసి పీబీజీ రాంజీ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. గత చట్టంలో కార్మికులకు ఉన్న సౌకర్యాలను ఈ చట్టంలో రద్దు చేసింది అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90% నిధులు ఇస్తే రాష్ట్రం 10% నిధులు ఇచ్చేది అన్నారు. కొత్త చట్టంలో కేవలం 60 శాతం మాత్రమే కేంద్రం ఇస్తుందని చెప్పడం ఉపాధి కూలీలను నట్టేట ముంచడమేనన్నారు. గత 12 సంవత్సరాలుగా బడ్జెట్లో ఉపాధిహామీ పథకానికి నిధులు కోత పెడుతూ వస్తుందన్నారు. ఈ బడ్జెట్లో ఆరు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదలకు ఉపాధి కల్పించే బాధ్యతనుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకుంటుందన్నారు పేదల పుట్టగొట్టే చట్టాన్ని తీసుకొచ్చిన బిజెపి ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ కూలీలందరూ బిజెపి తీసుకొచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కొత్త జాబ్ కార్డు వెంటనే ఇవ్వాలని పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ధర్నా అనంతరం ఎంపీడీవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కావలి కృష్ణయ్య మెట్లు వాస్కుల యాదయ్య విజయశాంతి సత్యనారాయణ పార్వతమ్మ సత్తయ్య సత్యమ్మ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు

## కబ్జాకు గురి అవుతున్న భూమిని ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలి



### ఆర్డీవో రమణారెడ్డి, ఎమ్మార్వో సూపర్డెంట్ రేణుకకు వినతి పత్రం అందజేయుట సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

దేవరకొండ ఏప్రిల్ 21 ( వార్త వేదిక సూర్య ):-

దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 657 గల ప్రభుత్వ భూమి లో అక్రమంగా ఇంటి నిర్మాణం, కొంతమంది వ్యక్తులు ప్లాట్ల రూపంలో కబ్జా చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకుంటూ స్వాధీనం చేసుకోవాలని దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి గారికి, దేవరకొండ ఎమ్మార్వో సూపర్డెంట్ రేణుక గారికి వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 657లో డిండి హైవే రోడ్ ఎల్ఐసి ఆఫీస్ వెనుక భాగాన బంజారా కాలనీ తూర్పు భాగాన కొంతమంది అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తూ గృహ నిర్మాణాలు చేస్తున్నారు. కొంతమంది వ్యక్తులు ప్లాట్ల రూపంలో కబ్జా చేస్తూ రాళ్లతో హద్దులు నిర్మాణం చేసుకొని ప్రభుత్వ భూమిని కాజేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. దీనివలన ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వ అవసరాలకు భవిష్యత్తులో ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉంటుంది. అక్రమంగా భూమిలోఇండ్ల నిర్మాణం చేస్తూ కొంతమంది హద్దురాళ్లతో కబ్జాకు గురి చేయడం వల్ల భూదోపిడి జరుగుతుంది. ప్రజా ప్రయోజనాల దృశ్య ఇట్టి భూమిని స్వాధీన పరుచుకొని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకుంటే మంచిగుంటుందని మా అభిప్రాయం భూమిని పరిశీలించి సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ భూమి కాపాడాలని మా యొక్క మనవి. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్ నేత, భీమగోల శివ గౌడ్ , పెరికేటిశ్రీనివాస్ చారి, డాక్టర్ భాషా చౌహన్ ,నటవ సుధాకర్, పున్న బిక్షమయ్య, గడ్డం బిక్షమయ్య, గణేష్ ,హరి ,చెరుకు అంజి గౌడ్, అనిల్ గౌడ్, సంజీవ యాదవ్, యాదయ్య చారి, అంకం మల్లయ్య పాల్గొన్నారు.



## పోరుబాటలోని వచ్చిన సమస్యలను పరిష్కరించాలి : సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ

యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 21 వార్తా వేదిక సూర్య

యాదాద్రి భువనగిరి బోనగిరి మున్సిపల్ మేనేజర్ పోరుబాటలోని వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మంగళవారం మున్సిపల్ కమిషనర్ పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనగిరిలోని గత మార్చి నెలలో పట్టణంలోని వివిధ వాళ్లలో సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ మేనేజర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది బోనగిరి పట్టణంలో మార్చ్ 10 నుండి సిపిఎం పార్టీ బృందం వార్డులలో తిరిగి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది బోనగిరి పట్టణంలో ఊరు చివరన ఉన్న హుస్నాబాద్ లోని ఇందిరమ్మ కాలనీలో సుమారు ఐదు సంవత్సరాలు నుండి మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు కట్టడం జరిగింది అది ఇంతవరకు చూసిన అధి కారులు గాని పాలకులు గానీ కనీసం కన్నెత్తి చూడకుండా పరిశీలించకుండా కాలనీవాసులు అందరికీ ప్రతి వార్డులలోని పైపులు ఉన్నవి పైపుల ద్వారా నల్లాల ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించాలని అక్కడ ప్రజలు కోరుతున్నారు నిరుపేదలైన ఫుట్పాత్ మీద చిరు వ్యాపారుల కోసం ఇండి గ్రేట్ లక్షల రూపాయలు ఖర్చు పెట్టి కట్టిన వ్యాపారస్తులకు గాని మేలు జరుగుతుంది ఇందిరమ్మ ఇండ్లు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పి దశలవారీగా ఐదు లక్షల రూపాయలు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఉన్న ఇల్లును కూల కొట్టుకొని కిరాయిలు భారంగా మారినవి ఇండ్ల నిర్మాణం సగం వరకే నిర్మాణం జరిగినవి బిల్లులు రాక అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు వృద్ధులకు ఒంటరి మహిళకు వితంతులకు 2000 రూపాయల పెన్షన్ 4000 రూపాయలు వికలాంగులకు 3000 రూపాయలు 6000 రూపాయలు ఇస్తానని కాంగ్రెస్ హామీ ఇవ్వడం జరిగింది ప్రతి ఆడపడుచుకు 2500 గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ అని చెప్పి రాని వారు ఇప్పటికీ ఎంతోమంది కి ఫ్రీ కరెంట్ బిల్లు రావడం లేదు కాలేజీ ఆడపిల్లలకు ఎలక్ట్రానిక్ స్కూటీలు ఇస్తానని హామీలు తప్ప ఇవ్వడం లేదు గత ప్రభుత్వము డబల్ బెడ్ రూమ్ లను పూర్తి చేయకుండా కాంగ్రెస్ వస్తే డబుల్ బెడ్లను పూర్తిచేసి హామీ ఇచ్చి ఇంతవరకు డబల్ బెడ్ రూములు రెండు సంవత్సరాలు దాటినా ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ లను నిర్మాణం పూర్తి చేయలేదు సింగన్నగూడెంలో వాటర్ ఫిల్టర్ కట్టి పది సంవత్సరాలు కావస్తున్న నాలుగు సంవత్సరాల నుండి మంచినీరు అందివ్వాలని ఎల్బీనగర్లోని ప్రభుత్వం భవనాలను నిర్మాణాలు చేయడం జరిగింది అట్టి భవనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అంగన్వాడి గాని బస్తీ దావఖాన గాని నిర్వహించాలని 32 వ వార్డులోని స్టేడియం కబ్జాలకు గురవుతున్నది చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి స్టేడియం అందుబాటులోకి తేవాలని భువనగిరి పట్టణంలో పర్మిషన్లు లేకుండా ఇళ్లను నిర్మిస్తా ఉన్నారు మరియు వర్క్ బోర్డ్ స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు మున్సిపల్ అధికారులు అవినీతికి పాల్పడుతూ ఇద్దరు ముగ్గురిని అదే పనిలో పెట్టి డబ్బులు జేబులు నింపుకుంటున్నారు మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు మరియు అన్ని వార్డులలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీసు ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని సిపిఐఎం పట్టణ కమిటీ తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు గంధముల మాతయ్య బందల ఎల్లయ్య వనం రాజు కమిటీ సభ్యులు వోల్దాస్ అంజయ్య చింతల శివ మన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.




# చదువులో రాణిస్తేనే సమాజంలో మంచి భవిష్యత్తు ఉంటుంది : మండల విద్యాధికారి

చౌటుప్పల్ ఏప్రిల్ 21 వార్త వేదిక సూర్య







చదువులో రాణిస్తేనే సమాజంలో మంచి భవిష్యత్ ఉంటుందని మండల విద్యాధికారి గురువా రావు అన్నారు చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో వివిఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున ట్రినిటీ హై స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ సిఐ జి మన్మధ కుమార్ మరియు మండల విద్యాధికారి గురువా రావు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల మనోవికాసం అభివృద్ధికి ఇలాంటి ప్రోగ్రామ్స్ ఉపయోగపడతాయన్నారు విద్యార్థులు ఆడుతూ పాడుతూ ఇష్టపడి చదవాలని కోరారు అలాగే ట్రినిటీ హైస్కూల్ యజమాన్యం కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తూ మరియు విద్యార్థులకు సమాజంలో ఎలా ఉండాలో సూచనలు చేస్తూ విద్యార్థి అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు మరియు మండల విద్యాధికారి గురువా రావు మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే అనేది ఇంతకుముందు యూనివర్సిటీలో ఉండేది సాంప్రదాయం కానీ కాలక్రమమైన ఇప్పుడు ట్రీట్ హైస్కూల్లో కూడా గ్రాడ్యుయేషన్ డే జరపడం ఎంతో అభినందనీయమని యజమాన్యాన్ని అభినందించారు అలాగే గ్రాడ్యుయేషన్ డే జరపడం చిన్నపిల్లల చదువు మీద మరింత శ్రద్ధ పెరిగి ఉన్నత చదువులు చదవడానికి ఆసక్తి కలుస్తుంది అన్నారు అలాగే చిన్నపిల్లలకు తల్లిదండ్రులు అన్నం తినిపించేటప్పుడు చందమామను చూపించేది కానీ నేడు సెల్ ఫోను చూపించి అన్నం తినిపిస్తున్నారు సెల్ఫోన్ లేకుండా రోజు గడవడం లేదు కానీ తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోను వాడడం తగ్గించాలన్నారు పిల్లలు స్కూల్ నుండి ఇంటికి వచ్చిన తర్వాత తల్లిదండ్రులు తమ సెల్ ఫోను వాడకం తగ్గించి పిల్లలతో రోజు ఒక గంట సేపు వారితో గడిపితే పిల్లల్లో మార్పు వస్తుంది అన్నారు పిల్లలు చదువు పట్ల మరింత ఆసక్తి పెరిగి ఉన్నత చదువులు చదవడానికి ఆసక్తి చూపుతారని అన్నారు ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ మండల కన్వీనర్ వెన్ రెడ్డి సంధ్యా రాజు ఏడవ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల చింతల కరుణ పబ్బు వంశీ బడుగు శ్రీరాములు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులువిద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రబీ ధాన్యం సేకరణ పై అధికారులు, రైస్ మిల్లర్లతో మంత్రి సమీక్ష



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ జిల్లాలో రబీ ధాన్యం సేకరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండలోని తన క్యాంపు కార్యాలయం ఇందిరా భవన్లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి పౌరసరఫరాలు, మార్కెటింగ్, డిఆర్డిఏ, రవాణా, కో-ఆపరేటివ్ తదితర శాఖల అధికారులు,రైస్ మిల్లర్లతో రబీ దాన్యం సేకరణ పై సమీక్ష నిర్వహించారు.రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, అన్ని కొనుగోలు కేంద్రాలకు పూర్తిస్థాయిలో లారీలను పంపించి రాత్రి ,పగలు ధాన్యం కొనుగోలు చేసి అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరణ సేకరించాలని, రానున్న వారం ,పది రోజుల్లో రబి ధాన్యం సేకరణ పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆదేశించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా నీడ తాగునీరు ఏర్పాటు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని,లారీలు,హమాలీల కొరత లేకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం పరిశీలించినట్లయితే నల్గొండ నియోజకవర్గంలోనే 2 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, అందువల్ల నియోజకవర్గంలోని అన్ని కొనుగోలు కేంద్రాలకు వీలైనన్ని ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని ,ప్రతిరోజు 10,000 మెట్రిక్ టన్నులకు పైగా కొనుగోలు చేయాలని చెప్పారు. ఇంకా 10 శాతం కోతలు పూర్తి కావాల్సి ఉందని, రోడ్లపై ఎవరు ధాన్యం పోయరాదని, అవసరం అయితే పాఠశాల భవనాలు, ఫంక్షన్ హాల్ లాంటి చోట కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, ప్రతి కేంద్రంలో ఒక కాంటాను అదనంగా ఉంచాలని, ఎక్కువగా ధాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి అక్కడ ఎక్కువ లారీలు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ను ఆదేశించారు. మంగళవారం నుండే యుద్ధ ప్రాతిపదికన రాత్రి ,పగలు కొనుగోలు ప్రారంభం చేసి, ఉన్న ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు పంపించాలని ,మిల్లర్లు కూడా జాప్యం చేయకుండా వెంటనే ధాన్యాన్ని దిగుమతి చేసుకొని సహకరించాలని కోరారు .కనగల్, ధర్వేశిపురం తదితరచోట్ల ఖాళీగా ఉన్న వ్యవసాయ గోదాములలో ధాన్యం ఉంచేందుకు చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. రానున్న వారం, పది రోజుల్లో రబీధాన్యం సేకరణ పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామని, షెడ్యూల్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, జిల్లాలో 6 మిల్లులు సీజ్ చేయడం వల్ల వచ్చిన మిల్లులకే ధాన్యం ఎక్కువగా వస్తున్నదని తెలిపారు. ఏ ఎం ఆర్ పి లైనింగ్ పూర్తి కావడం వల్ల నీటి సౌకర్యం పెరిగిందని, దీంతో రైతులందరూ బత్తాయి నిమ్మ తోటలను తీసేసి ధాన్యాన్ని పండిస్తున్నారని తెలిపారు.

ఏది ఏమైనప్పటికీ రానున్న వారం,10 రోజుల్లో 90% ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామన్నారు. తన నియోజకవర్గంతో పాటు, జిల్లాలో రహదారులు భవనాల శాఖ ద్వారా అవసరమైన అన్ని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని, ఔటర్ రింగ్ రోడ్డు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యేకించి పట్టణంలోని రోడ్లను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, హైదరాబాదులా నల్గొండ పట్టణం చుట్టూ రోడ్లను ఏర్పాటు చేస్తామని, ఎస్డిఎఫ్ నిధులతో పాటు, సిసి రోడ్లు, ఇతర పనులు నడుస్తున్నాయని, ఆయన తెలిపారు. అలాగే అన్ని పార్కుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించామని, వేసవిలో నీటి ఎద్దడి రాకుండా అవసరమైతే ట్యాంకర్ల ద్వారా అన్ని వార్డులకు కృష్ణ నీటిని అందజేస్తామని, అందుకు తగ్గ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, డిసిఓ పత్యా నాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఆర్టీవో లావణ్య, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు నీటిపారుదల ఇంజనీరింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు

**పాలకుడే ఇంజనీరుగా మారడంతో లక్షల కోట్ల రూపాయలు వృధా అయ్యాయి**

**రాష్ట్రంలో నీటిపారుదల ఇంజనీరింగ్ వ్యవస్థను పునర్నిర్మాణం చేయాలి**

**అధికారులతో సమీక్ష సమావేశంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



చౌటుప్పల్ ఏప్రిల్ 21 వార్తా వేదిక సూర్య

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల వనరులు వాటి ఉపయోగం బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు నూతన ఆయకట్టు ఏర్పాటు, శివన్న గూడెం రిజర్వాయర్ లోకి నీటిని తరలించే ఏదుల సొరంగ మార్గ పనులు, అప్రోచ్ కెనాల్స్, వాటికి సంబంధించిన భూసేకరణ పనులకు సంబంధించిన విషయాలపై మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రిటైర్డ్ ఇంజనీరింగ్ ఫోరం సభ్యులు, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ ప్రాంతంగా ఉన్న మునుగోడు నియోజకవర్గం లో నీటిపారుదల వ్యవస్థ శాస్త్రీయంగా నిర్మాణం జరగలేదని 10 సంవత్సరాల క్రితం మొదలు పెట్టిన డిండి ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు, శివన్న గూడెం రిజర్వాయర్ పనులు ఇంకా పూర్తి కాలేదని దానికంటే ముందు లక్ష కోట్ల రూపాయలతో ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్టు పనులు పూర్తయి కూలిపోవడం కూడా జరిగిందన్నారు... నీళ్లు ఇచ్చే సోర్స్ లేకుండానే, భూ సేకరణ జరగకుండానే శివన్న గూడెం రిజర్వాయర్కు టెండర్లు ఎస్టిమేషన్ వేయడం, టెండర్లు పిలవడం, కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టడం చకచకా జరిగాయని ఏ ప్రాజెక్టు కైనా 75% నుండి 80% వరకు భూసేకరణ పనులు పూర్తయిన తర్వాతనే ఇవన్నీ జరగాల్సి ఉండగా కేవలం కాంట్రాక్టర్ల కోసం పాలకుల కమిషన్ల కోసం అధిక వడ్డీకి 5000 కోట్ల రూపాయల అప్పు తీసుకొచ్చి ఇక్కడ నీటిపారుదల ప్రాజెక్టులకు మొదలుపెట్టారన్నారు... దశలవారీగా ప్రణాళిక బద్ధంగా ఖర్చు చేయాల్సిన ప్రాజెక్టును ప్రణాళికలు లేకుండా నిర్మించడం వల్ల అప్పులు అయ్యాయి తప్ప అవి ఉపయోగంలోకి రాలేదు అన్నారు... గత పాలనలో రాష్ట్రంలో నీటిపారుదల ఇంజనీరింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి పాలకుడే ఇంజనీరుగా మారి ప్రాజెక్టులు కట్టడం వల్ల లక్షల కోట్ల రూపాయల అప్పులు అయ్యాయన్నారు...2014 లోనే 90 శాతం పూర్తయిన బ్రాహ్మణ వెళ్ళిన ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.. రాష్ట్రంలో నీటిపారుదల ఇంజనీరింగ్ వ్యవస్థను పునర్నిర్మాణం చేయాల్సిన అవసరం ఉ ఒదని అన్నారు..

ఉదయ సముద్రం బ్రాహ్మణవెల్ల ప్రాజెక్టు నుండి మునుగోడు మండలంలోని కిస్టాపురం వరకు ప్రధాన ఎడమ కాలువను విస్తరించడానికి భూ సేకరణ పనులను, కాలువల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపతకన పూర్తిచేయాలని అధికారులకు సూచించారు... శివన్న గూడెం రిజర్వాయర్ లోకి నీటిని తరలించే ప్రధాన సోర్స్ ఏదుల నుండి ట న్నేల్ పనులను అప్రోచ్ కెనాల్స్ వాటి భూ సేకరణను మొదటి ప్రాధాన్యత పనులుగా యుద్ధ ప్రాతిఫదికన పూర్తి చేయాలని అధికారులను కోరారు...

ఉదయ సముద్రం బ్రాహ్మణవెల్ల ప్రాజెక్టు ద్వారా మునుగోడు మండలంలోని గ్రామాలకు సాగునీటి కల్పన తోపాటు, గూడెం రిజర్వాయర్లోకి నీటిని తీసుకొచ్చే మార్గాలను శివన్నగూడెం రిజర్వాయర్ నుండి వివిధ మండలాలకు వెళ్లే అప్రోచ్ కెనాల్స్ ను వాటి భూ సేకరణ పనుల విషయంలో నిధులకు సంబంధించి ప్రభుత్వంతో మాట్లాడి నేను తీసుకొస్తానని త్వరితగతిన పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులదని అన్నారు ఈ సమీక్ష సమావేశంలో తెలంగాణ రిటైర్డ్ ఇంజనీరింగ్ ఫోరం సభ్యులు శ్యాం ప్రసాద్ రెడ్డి, సత్తిరెడ్డి... ఉమ్మడి నల్గొండ జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈ లు రాములు, మనోహర్, లక్ష్మణ్ లు, డి ఈ లు ఏఈలు, మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

**పేద విద్యార్థుల చదువుకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తున్న రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు**

**ప్రతి విద్యార్థి భవిష్యత్తులో పదిమందికి సహాయం చేసే విధంగా తయారవ్వాలి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎల్లకాలం ఇటువంటి సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటుంది**

**కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి కె ఎస్ ఎఫ్ చైర్పర్సన్**

**మానవసేవే మాధవసేవ, నేను బడిని గుడితో సమానంగా చూస్తా**

**ప్రభుత్వ బడులలో చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహించాల్సిందే వాళ్ల తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిందే పిల్లల భవిష్యత్తు కోసం మరింత సహాయం చేయాల్సిందే**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వము విద్యా వైద్య విషయంలో సమూల మార్పులు తీసుకొస్తుంది**

**విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలి, డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్స్ కు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి**

**మనకోసం మనం బ్రతకడంలో గొప్పేమీ లేదు మనకోసం మనం బ్రతుకుతూ మన చుట్టూ ఉన్నవారి కోసం బ్రతకడమే గొప్పతనం**

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

# 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 151 మంది విద్యార్థులు, 2450000 పారితోషకం

చౌటుప్పల్ ఏప్రిల్ 21 వార్తా వేదిక సూర్య

పేద విద్యార్థులు చదువుకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం(2025-2026) లో ప్రథమ స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం పొందిన విద్యార్థిని విద్యార్థులకు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద 25000, 15000, 10000 నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను మంగళవారం అందజేశారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు..ఈ కార్యక్రమాన్ని మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం జ్యోతి ప్రజ్వలన చేసి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణులైన 151 మంది విద్యార్థిని విద్యార్థులను సన్మానించి 24,50000 రూపాయల చెక్కులతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

పేదింటి విద్యార్థులకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత ఏడాది జులై 6న, 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా 15000, 10000, 7500 రూపాయల నగదు బహుమతిని 62 ప్రభుత్వ పాఠశాలలోని 189 విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు... అదే స్ఫూర్తితో ఈ ఏడాది మరో అడుగు ముందుకేసి ఇంటర్లో ఉత్తీర్ణత సాధించిన వాళ్లకు నగదు బహుమతిని అందించారు.. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న ఈ సహాయానికి పేద తల్లిదండ్రుల్లో తమ పిల్లల్ని బాగా చదివించాలని ధైర్యం పెరిగింది... ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు చేస్తున్న ఈ సహాయానికి విద్యార్థిని విద్యార్థులు ఎంతో స్ఫూర్తి పొంది భవిష్యత్తులో తాము కూడా ఎదిగి పదిమందికి సహాయం చేసే విధంగా తయారవుతామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ లక్ష్మీ మాట్లాడుతూ... విద్యార్థిని




విద్యార్థులు చెప్పిన మాటలకు మేము కూడా స్ఫూర్తి పొందుతున్నామని, ముందు ముందు ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థిని విద్యార్థి భవిష్యత్తులో పదిమందికి సాయం చేసే విధంగా తయారవ్వాలని ఆకాంక్షించారు..2018 లో గడపగడప తిరిగి ఎంతో మంది సమస్యలు తెలుసుకున్నామని పది సంవత్సరాలుగా రాజగోపాల్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్నారని, మునుగోడు నియోజకవర్గం నాయకులందరూ మీ ప్రాంతంలో ఉన్న సమస్యలను నా దృష్టికి తీసుకూరావాలని కోరారు... మా ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా ఇటువంటి సహాయ సహకారాలు అందిస్తుందని భగవంతుడు ప్రతి ఒక్కరికి ఎంతో కొంత ఇస్తుంటాడు తమకున్న దాంట్లో తోచినంత ఇతరులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు...

**నాకంటే ఎక్కువ సమాజం కోసం పరితపిస్తుంది నా శ్రీమతి లక్ష్మి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యా వైద్య విషయంలో సమల మార్పులు తీసుకొస్తుంది

నాకంటే ఎక్కువగా సమాజం కోసం నా శ్రీమతి లక్ష్మీ పరితపిస్తుందని కరోనా కాలంలో ఐదు కోట్ల రూపాయల విలువచేసే నిత్యవసర సరుకుల పంపిణీలో ఆమె కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు.. ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులను మనం ప్రోత్సహించాల్సిందేనని వాళ్ళ తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిందేనని పిల్లల భవిష్యత్తు కోసం మరింత సహాయం చేయాల్సిందేనని తీర్చి చెప్పారు. నేను బడిని గుడితో సమానంగా చూసే వ్యక్తిని అని మానవసేవే మాధవ సేవకు భావించి సమాజంలో మార్పు తీసుకురావాలన్నారు.. మునుగోడులో పదిమంది లక్షలు పదిమంది రాజగోపాల్ రెడ్డి గారు తయారవ్వాలని రాజగోపాల్ రెడ్డి ఒక్కడే అనుకుంటే కాదని ప్రతి ఒక్కరూ మీ గ్రామాలలో మీకు చేతనేంత సహాయం చేయాలని కోరారు.. విద్యా వైద్యం సమాజంలో రెండు కండ్ల లాంటివి అని ప్రతి ఒక్కరూ గురుతర బాధ్యతగా ఆ విషయాల కోసం సహాయం చేయాలన్నారు... పేద తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ అవసరమైతే బంగారం అమ్మి కూడా చదివిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యా వైద్య విషయంలో సమూల మార్పులు తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు..

విద్యార్థిని విద్యార్థులను సెల్ఫోన్లకు దూరంగా ఉంచాలని, డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్స్ కు ఆకర్షితులు కాకుండా అనునిత్యం పిల్లల ప్రవర్తనను గమనిస్తూ చెడు మార్గం వైపు వెళ్లకుండా కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని అన్నారు... మనకోసం మనం బ్రతకడంలో గొప్పేం లేదని మనకోసం మనం బ్రతుకుతూ మన చుట్టూ ఉన్న వారి కోసం బ్రతకడమే గొప్పతనం అని ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న వారి కోసం ఎంతో కొంత సహాయపడాలని కోరారు..

# నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య) :**రామన్నపేట మండలం జనం పెల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క నరేందర్ కూతురు పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం పట్టణ కేంద్రంలోని జెపి గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు పున్న వెంకటేశం ఎండి ఆమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పైల్ల వెంకటరెడ్డి యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న ఉప సర్పంచ్ చొప్పరి నరసింహ వార్డు మెంబర్ నల్ల సైదులు నాయకులు అనంతోజ్ రాజు నడిగోటి నగేష్ బీరం రాజిరెడ్డి బాసాని రాజు చొప్పరి లింగయ్య ఎంపల్ల సత్తయ్య ఎర్రబోయిన సత్తయ్య నారపాక రమేష్ శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అంగన్ వాడీ కేంద్రాలలోకి పిల్లలు పంపించాలి



**మోత్కూరు, ఏప్రిల్ 21( వార్త వేదిక సూర్య);** 0బిబి5 సంవత్సరాలలోపు అంగన్ వాడీ కేంద్రాలల్లోకి పిల్లలను పంపించాలని అంగన్ వాడీ టీచర్ డి భార్గవి కోరారు. మంగళవారం మండలంలోని ముశిపట్ల పరిధిలోని శివనగర్ లో అంగన్ వాడి కేంద్రంలో గ్రాడ్యు యేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల మాదిరిగానే అంగన్వాడి కేంద్రాలను చిన్నారులకు ఆట,పాట కథలు నేర్పిస్తున్నామన్నారు. అదేవిధంగా చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా ఏ అండాలు, చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# పాటిమట్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**మోత్కూరు, ఏప్రిల్21, ( వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమట్ల గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ ఇచ్చిన ప్రజా సమస్యల పిలుపులో భాగంగా పాటిమట్ల గ్రామంలో నిర్వహించిన సర్వేలో గుర్తించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయితీ కార్యదర్శి వెంకటేశం కు పాటిమట్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదర్శాపురంబిబి పాటిమట్ల గ్రామాల మధ్య బృందావన్ కాల్వపై కల్వర్టు లేక ఆ ప్రాంత రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన స్మశానవాటికలో కనీసం వసతులైన నీరు, కరెంట్ కూడా లేదని, రైతు సంక్షేమమే మా లక్ష్యం అనిచెప్పే ప్రభుత్వం, రైతుల కోసం నిర్మించిన రైతు వేదికలో తలుపులు కిటికీలు శిదిలావస్థకు చేరాయని, అన్నారు. పాటిమట్ల గ్రామం నుండి ఎక్స్ రోడ్డు మధ్య చల్లోనీబావి,కుమ్మరి బావి దగ్గర ప్రధాన రహదారి పక్కన రక్షణ గోడ లేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే రక్షణ గోడలు నిర్మించాలని కోరారు.అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఇవ్వాలని, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కురిమేటి యాదయ్య, స్థానిక నాయకులు.అన్నవరం నారాయణ,కురిమేటి సాంబయ్య,దునుక సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**మోత్కూరు, ఏప్రిల్ 21 ( వార్త వేదిక సూర్య ):** రిటైర్డ్ ఉద్యోగుల రావాల్సిన బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఆ సంఘం మోత్కూరు యూనిట్ అధ్యక్షులు బద్దం యాదిరెడ్డి అన్నారు. మంగళవారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఏప్రిల్ నెలలో జన్మించిన రిటైర్డ్ ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ జీవితంలో గతంలో ఎన్నడూ కూడా పుట్టినరోజులు జరుపుకోలేదని, రిటైర్డ్ ఉద్యోగుల మధ్య సామూహిక జన్మదినోత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అవిశెట్టి అవిలిమల్లు, యూనిట్ ఉపాధ్యక్షులు టి మనోహరా చారి, నాయకులు ఏ వల్లభాయ్ , బి రాంరెడ్డి,సత్యనారాయణ, భాస్కరాచారి గురుమూర్తి, జక్కుల బిక్షం,సూరోజు యాదమ్మ ,కుకునూరు లక్ష్మారెడ్డి శ్రీరంగం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఆలయానికి వెళుతుండగా రోడ్డు ప్రమాదం



**▸▸ గుర్తుతెలియని వాహనం ఢీకొని తండ్రి, కొడుకు దుర్మరణం**

**మహేశ్వరం ఏప్రిల్ 21 వార్త వేదిక సూర్య:** మహేశ్వరం మండలం తుక్కుగూడ జిహెచ్ఎంసి ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది, ఈ దారుణ ఘటనలో తండ్రి, కుమారుడు ప్రాణాలు కోల్పోయారు,

ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డుపై, రావిరాలలో వండర్ సమీపంలోని ఈ ప్రమాదం జరిగింది, సాహెబ్‌నగర్ వనస్థలిపురానికి చెందిన కొమ్మగోని ప్రశాంత్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ద్విచక్ర వాహనంపై సూర్యగిరి ఎల్లమ్మ ఆలయానికి వెళ్తుండగా, గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి వారి బైక్‌ను ఢీకొట్టింది,ఈ ప్రమాదంలో ప్రశాంత్ గౌడ్ (41) అక్కడికక్కడే మృతి చెందగా, ఆయన కుమారుడు శ్రీథన్ (11) తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు,ప్రమాదంలో గాయపడిన భార్య వాణి (38), కుమార్తె శశిక (10)లను వెంటనే తుక్కుగూడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు, వారి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు,

మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు, ఘటనపై ఆదిభట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

# తడకల యాదయ్యకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**మహేశ్వరం ఏప్రిల్ 21 (వార్త వేదిక సూర్య ):** మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తడకల యాదయ్య, గత కొంతకాలంగా అనారోగ్యం బాధపడుతూ మృతి చెందారు, తడకల యాదయ్య సిరిగిరి పురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మండల పార్టీ ఎస్సీ అధ్యక్షునిగా దళిత నాయకుడిగా ప్రజలకు ఎన్నో సేవలు అందించారు,ఒక మంచి నాయకున్ని కోల్పోయామని పలువురు, నాయకులు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. సిరిగిరిపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు చిట్టెమల్లేష్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం 10వ వార్డు ఇన్చార్జి కాకి మల్లేష్ ముదిరాజ్, నాయకులు గగనం ఆంజనేయులు, తదితరులు నివాళు లర్పించారు.



# మహేశ్వరంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ





**మహేశ్వరం, ఏప్రిల్ 21 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండల్ కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి దత్తు నాయక్, ఆవిష్కరించి, ఈ సందర్భంగా దత్తు నాయక్ మాట్లాడుతూ 141 వ మేడే మహేశ్వరం నియోజకవర్గ పారిశ్రామిక ప్రాంతాలలో పెద్ద ఎత్తున ర్యాలీలు, జెండా ఆవిష్కరణలు, సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం, మహిళా కార్మికులకు రక్షణ, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇలాంటి అనేక పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలు రక్షించుకోవాలని కార్మిక వర్గానికి కోరడం జరిగింది, కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల అనుకూలంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను కార్మికులందరూ రద్దు అయ్యేంతవరకు సంఘటితంగా పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మ గళ్ళ రాజు బ్రహ్మాచారి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోటేష్, శ్రీశైలం, యాదయ్య, లింగం, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి సంపుటి : 1 సంచిక : 326
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి బుధవారం, ఏప్రిల్ 22, 2026

# ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**మోత్కూరు, ఏప్రిల్ 21 ( వార్తా వేదిక సూర్య ):** ఉపాధి హామీ పనులను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ పిడి, మండల ప్రత్యేక అధికారి గుర్రం సురేష్ కోరారు. మంగళవారం మండలంలోని పాటిమట్ల లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ శ్రీవత ఉన్నందున కూలీలు ఉదయం 6:30 గంటలకు పనులకు హాజరై 11 గంటల లోపు ఇండ్లకు సురక్షితంగా చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎన్ ఎం ఎం.ఎస్. హాజరు విధానం వల్ల కలిగే ప్రయోజనాలు కూలీలకు వివరించారు. మొదట్లో ఈ విధానం కొంత ఇబ్బంది కలిగించినప్పటికీ ప్రస్తుతం ఈ విధానం సౌకర్యవంతంగా ఉందని కూలీలు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. గత రెండు నెలలుగా ప్రతిరోజు కూలీల పనులను ఎన్.ఎం.ఏం ఎస్ ద్వారా హాజరు విధానాన్ని పంపిస్తున్న స్థానిక ఉపాధి హామీ మేట్ డి నరేష్ ను ప్రత్యేక అధికారి సురేష్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు యాదగిరి, జాఫర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# ముస్సిపల్ కోఆప్షన్ కోసం నామినేషన్ దాఖలు చేసిన యాకయ్య ముదిరాజ్



**మోత్కూరు, ఏప్రిల్ 21 ( వార్త వేదిక సూర్య );** మోత్కూరు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యునిగా ఎన్నికై కోసం మాజీ వార్డు సభ్యులు, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బుంగపట్ల యాకయ్య ముదిరాజ్ మంగళవారం మున్సిపల్ కమిషనర్ కె సతీష్ గారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జెండాను విడువకుండా పార్టీని బలోపేతం కోసం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానన్నారు. గ్రామపంచాయతీ ఉన్న సమయంలో వార్డు సభ్యునిగా గెలిచి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అమలు చేయించి అటు పార్టీకి ఓటు వేసిన ప్రజలకు న్యాయం చేశానని, తనకు మున్సిపల్ లో కో ఆప్షన్ పదవి అవకాశం ఇవ్వాలని పార్టీ పెద్దలను,నాయకులను కోరారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

▸▸ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న

**మోత్కూరు, ఏప్రిల్ 21 ( వార్తా వేదిక సూర్య );** విద్యార్థులకు ఉచిత పుస్తకాలు నాణ్యమైన భోజనం వసతివంటి సదుపాయాలను సంక్షేమ హాస్టళ్ల లో కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య అన్నారు. ప్రజా పాలనబిప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలలో మంగళవారం స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్ ఎస్.కె రైటింగ్ పోటీలు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి, హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ గుర్రం సురేష్ మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, ఫిజికల్ గేమ్స్ ఆడటం ద్వారా శారీరకంగా, మానసిక దృఢోత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న మాట్లాడుతూ హాస్టల్ అభివృద్ధికి మున్సిపాలిటీ నుండి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. పోటీలలో గెలుపొందిన కే బన్నీ, ఏం అవినాష్, జి ఆదిత్యలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్, హాస్టల్ వార్డెన్ అశోక్ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.





# స్మార్ట్ ఆధ్వర్యంలో విద్యావేత్త మెరుగు మధుకు ఘన సన్మానం



**భువనగిరి, ఏప్రిల్ 21/వార్త వేదిక సూర్య :** భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ ఐఐటి క్యాంపస్లో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ( బి స్మార్ట్) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మిర్యాల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ప్రముఖ విద్యావేత్త మెరుగు మధు కి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సిబిఎఫ్ సి ), హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ సలహా మండలి సభ్యునిగా నియమితులైన శుభ సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా విద్యా రంగంలో విశేష సేవలందిస్తూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం లో కీలక పాత్ర పోషించిన వారికి ఈ బాధ్యతలు దక్కడం యాదాద్రి భువనగిరి జిల్లాకు గర్వకారణంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బి స్మార్ట్ జిల్లా కోశాధికారి ఎస్ ప్రభాకర్ రెడ్డి, యాదయ్య, చంద్రశేఖర్, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# పి.హెచ్.సి లో వైద్య పరీక్షలు



**మోత్కూరు, ఏప్రిల్ 21 (వార్త వేదిక సూర్య) :** టీబి. షుగర్ వైద్య పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్నసోమ నర్సయ్య వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న లు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి క్యాంప్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీబి పేషెంట్లు టీబి పేషెంట్ల కుటుంబ సభ్యులు టిబి అనుమానితులు షుగర్ పేషెంట్లు వృద్ధులందరికీ పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను డాక్టర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్,డాక్టర్ వీణ సి హెచ్ ఓ దేవకి, సూపర్వైజర్స్, ఎం.ఎల్ హెచ్.పి.ఎస్.ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాప్రతినిధుల కోటాలో...కో ఆప్షన్ పదవి ఇవ్వాలి



**మోత్కూరు: ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య);** మోత్కూరు మున్సిపల్ కో ఆప్షన్ పదవి కోసం ఎంపికలో ప్రజాప్రతినిధుల కోటాలో తమకు కో ఆప్షన్ పదవి ఇవ్వాలని మాజీ వార్డు సభ్యులు, మాజీ కౌన్సిలర్ కారుపోతుల శిరీష శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు. మంగళవారం ఆమె "వార్తా వేదిక సూర్య" ప్రతినిధితో మాట్లాడుతూ.. తాము గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నామని, బీఆర్ఎస్ పార్టీ 10 ఏండ్లు అధికారంలో ఉన్నప్పటికీ తాము మోత్కూరు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ తరపున 1 వ వార్డు మెంబర్ గా, మున్సిపాలిటీలో 2 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొందామని, తమకు 10 ఏళ్లు ప్రజాప్రతినిధిగా పని చేసిన రాజకీయ అనుభవం ఉందని తెలిపారు. అధికారంలో ఉన్నా..లేకపోయినా నేటికీ వరకు కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఇదే పార్టీలో కొనసాగుతున్నామని, ఎలాంటి పార్టీ వలసలకు తాము పాల్పడలేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే,ఎంపీ, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తాము అహర్నిశలు కృషి చేశామన్నారు. ఈ మున్సిపల్ లో కో ఆప్షన్ పదవి కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే మందుల సామేల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు,మున్సిపల్ చై ర్మెన్ వైస్ చైర్మెన్, కౌన్సిలర్లను కలిసి మద్దతు కోరినట్లు తెలిపారు.

# విద్యార్థులను ప్రతిభను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు

- తహశీల్దార్ జ్యోతి



**మోత్కూరు, ఏప్రిల్ 21 ( వార్త వేదిక సూర్య):** విద్యార్థులల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో దోహదపడతాయని తహశీల్దార్ పి.జ్యోతి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. విద్యార్థి దశ నుంచే పోటీ తత్వాన్ని అలవార్చుకోవాలన్నారు. సమాజంలోని అన్ని అంశాలపై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ యాదమ్మ, ఉపాధ్యాయులు రేఖ, మహేశ్వరి, జ్యోతి పాల్గొన్నారు.









Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**